# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు





వివరాలు లోపలి పేజీల్లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 23, అక్టోబర్ 2023 16 పేజీలు

# రామ దండుపై రాక్షస కాండ

## భౌతిక దాడులకూ బరితెగించిన భూ ఆక్రమణదారులు





భద్రాచలం, ప్రభాతవార్త :
రావణుడిపై శ్రీరాముడు దండెత్తి వెళ్లిన ముహూర్తాన దేశమంతా దసరా ఉత్సవాలు నిర్వహించుకునే వేళ రాములోరి భూ వివాదం మళ్లీ రావణ కాష్టంలా రగులుకుంది. భూముల స్వాధీనం కోసం వెళ్లిన ఆలయ సిబ్బందిపై ఆదివారం భూ ఆక్రమణ దారుల దాడి రాక్షస కాండను తలపించింది. ఆలయ అధికారులను నిర్బంధించి.. పురోహితుల యజ్ఞోప వేతాలు తెంచి.. బట్టలు చింపి.. పిడి గుద్దులతో ప్రాణాలు సైతం తీసేలా బరితెగించిన ఘటన యావత్ రామభక్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. రాములవారి భూముల రక్షణ కోసం ఆలయ సిబ్బంది రామదండులా పోరాడుతున్నా.. ఆక్రమణ దారులు రాక్షసంగా వ్యవహరిస్తున్నా తెలంగాణ సర్కారు మాత్రం చోద్యం చూస్తూనే ఉంది.

2వ పేజీలో..

- బట్టలు చింపి.. యజ్ఞోపవేతాలు తెంచి
- అర్చకులనూ వదలని అల్లరి మూకలు
- రాములోరి భూముల సాక్షిగా రాళ్లదాడులు
- ఆలయ అధికారులకూ తప్పని అవమానాలు
- రావణకాష్టం వెనుక రాజకీయ నాయకులు
- చోద్యం చూస్తున్న తెలంగాణ సర్కార్ పెద్దలు



9లో...

రౌడీయిజం, గుండాయిజంను పెంచి పోషించింది

# నువ్వు కాదా?

- మీరు చేసిన రాజకీయ హత్యలు అన్నీ ఇన్ని కావు
- మంత్రి పదవులు ఇచ్చిన అందరినీ మోసం చేశావు
- ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచింది నువ్వు కాదా
- తుమ్మలను ఉద్దేశించి మంత్రి పువ్వాడ అజయ్ ఘాటు వ్యాఖ్యలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
గడిచిన 9 ఏళ్లలో ఖమ్మం నగర ప్రజలు చాలా ప్రశాంతంగా, సంతోషంగా ఉన్నారని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఇక్కడ తుమ్మల ఎమ్మెల్యేగా, మంత్రి ఉన్న సమయంలో ఆయన చేసిన రాజకీయ హత్యలు అన్ని ఇన్ని కావన్నారు. ఖమ్మం నగరంలోని టీఎన్‌జీఓస్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన బీఆర్ఎస్‌కేవీ టీపటీయు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తుమ్మల టార్గెట్‌గా మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# మళ్ళీ అదే వరస



2 లో..

- పక్వానికిరాని పామాయిల్ గెలల దిగుమతి
- అప్పారావుపేట ఫ్యాక్టరీ నెత్తిన నాసి సరుకు
- లేత తోటల ఉత్పత్తి అంటూ సమర్ధింపు
- హార్వెస్టింగ్ నియంత్రించే యంత్రాంగమేది
- ఇలా అయితే రికవరీల మాటేమిటి

అశ్వారావుపేట-ప్రభాతవార్త
తెలంగాణా ఆయిల్‌ఫెడ్ ది ఇంకా అదేవరస. క్రషింగ్‌కి పనికిరాని ఫ్రెష్‌ఫ్రూట్‌బంచెస్‌ని దింపుకోవడం మానలేదు. గద్వాల్-నారాయణ్‌పేట్ ప్రాంతాల్లో అక్కడి రైతులు పండించిన పంటను భద్రాద్రిజిల్లా అప్పారావుపేట ఫ్యాక్టరీకి తరలించారు. వారికి అందుబాటులో ప్రాసెసింగ్ యూనిట్ లేదుకాబట్టి ఇంతదూరం తెవాల్సి వచ్చింది. శుక్రవారం నాడు రెండు వ్యాన్లలో గరిష్ఠంగా 15


# బీజేపీ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థిగా కుంజా ధర్మ



16లో..

# హస్తం ఆశావాహుల్లో టెన్షన్... టెన్షన్

సత్తుపల్లి, ప్రభాతవార్త:
సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కోసం ఎదురు చూస్తున్న ఆశావహ నాయకుల్లో టెన్షన్ నెలకొంది. ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్టు ఆశిస్తున్న నలుగురి నాయకుల్లో ఎవరికి వారు నియోజకవర్గంలో పలు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ రోజులు గడుపుతున్నారు. ఈ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేరు ఖరారు చేసి నెల దాటింది.ఈయన ఇప్ప టికే నియోజకవర్గాన్ని ఒక సారి చుట్టు ముట్టి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంకా అభ్యర్థిని ప్రకటించడంలో జాప్యం చేయడంతో ఆ పార్టీలోని కింది స్థాయి కేడర్‌లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.









16లో..

# రామ దండుపై రాక్షస కాండ

(మొదటి పేజీ తరువాయి..)







దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి, సిబ్బందిపై దేవస్థాన భూముల ఆక్రమణదారులు ఆదివారం విచక్షణరహితంగా భౌతికదాడులకు దిగి గాయపరిచిన సంఘటన యావత్ రామభక్తులు సాక్షాత్తు శ్రీసీతారామచంద్రస్వామి వారిపై జరిగిన దాడిగా భావిస్తున్నారు. ఆదివారం జరిగిన సంఘటన శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన చరిత్రలో మరిచిపోలేని దురాగతంగా రామభక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం తెలంగాణలోను స్వామి వారి భూములు ఉన్న ప్రాంతాన్ని ముంపు మండలాల కింద పరిగణిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయడం జరిగింది. అప్పటి నుండి ఆ ప్రాంత అనేక మంది రైతులు పంట సాగు చేసుకునే భూములకు కౌలు చెల్లించకుండా ఆ భూములు మావేనని నిత్యం, దేవస్థాన అధికారుల ఘర్షణకు దిగుతూనే ఉన్నారు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, దేవాదాయ శాఖ దేవస్థానం భూములను ఎట్టి పరిస్థితుల్లో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అప్పజెప్పాలని అధికారులను ఆదేశించారు. కానీ జిల్లా, డివిజన్, స్థానిక అధికారులు దేవస్థానం అధికారులకు సహకరించడం లేదనే ఆరోపణలు దేవస్థాన సిబ్బంది చేస్తూనే ఉన్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధంగా ప్రతిష్ఠాత్మకంగా సుమారు 100 ఎకరాల ప్రాంగణంలో నిర్మించతలపెట్టిన గోశాల, శ్రీగోకులరామమ్ పార్కు నిర్మాణాలకు అనుక్షణం భూ ఆక్రమణదారుల నుండి ప్రతిఘటనలు ఎదురవుతూనే ఉన్నాయి.

**-విచక్షణా రహితంగా దాడి**

సాక్షాత్తు శ్రీసీతారామచంద్రస్వామి వారిని మనస్సా వాచ కర్మ పూజిస్తూ నిత్యపారాయణంలో తరించే దేవస్థాన అర్చకులపై జరిగిన భౌతికదాడులను ధార్మిక సంఘాలు సాక్షాత్తు శ్రీరాముడిపై జరిగిన దాడిగా పరిగణిస్తూ ఇట్టి ఘటనకు పాల్పడిన వారిపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది, దేవస్థాన ప్రధాన అర్చకులు, మహిళా ఉద్యోగులు గోశాల ప్రాంతంను సందర్శించి చదును చేయతలపెట్టారు. అట్టి సమయంలో భూములను ఆక్రమించుకుని యూకలిప్టస్ (జామాయిల్) వాణిజ్య పంటలను ఎటువంటి అనుమతులు లేకుండా వేసుకున్న కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా దేవస్థాన పురోహితుడు, సిబ్బందిపై భౌతికదాడులు నిర్వహించారు. ఇట్టి దాడులను అడ్డుకొనుటకు ప్రయత్నించిన దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఎల్.రమాదేవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్‌లపై భౌతికదారులు పాల్పడ్డారు. ఇట్టి దాడిలో పురోహితుల యజ్ఞోపవేతాలను, రుద్రాక్ష మాలలను సైతం తెంచి పిడి గుద్దులతో గాయపడిచిన సంఘటన చూసిన భక్తులు కన్నీటి పర్యంతమై ఇటువంటి దురాగతానికి పాల్పడిన నీచులపై కఠిన చర్యలు తీసుకోవాలని రామభక్తులు కోరుతున్నారు. అయితే ఇటువంటి దురదృష్టకర సంఘటన అనంతరం దేవస్థానం అధికారులు గోశాల వద్దకు చేరుకుని చర్చించుకుని అనంతరం భద్రాచలం శ్రీసీతారామచంద్రాస్వామి వారి దేవస్థానంను చేరుకునే నిమిత్తం గోశాల ప్రవేశద్వారం వద్దకు చేరుకోగానే మరొక్కసారి ఆక్రమణదారులు రాళ్ళతో దాడి చేస్తూ దేవస్థాన సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేశారు. ఆంధ్ర అధికారుల నుండి రక్షణ లేక తెలంగాణ అధికారులు ఆంధ్ర ప్రాంతంలో ప్రవేశించే అవకాశం లేక పాత్రికేయ మిత్రులను ప్రాణాలను కాపాడమని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో సిబ్బంది వేడుకోవడంపై ఇటు భద్రాచలం ప్రజలు, అటు హిందూ ధార్మిక సంఘాలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. రాత్రి 8 గంటల సమయం వరకు ఆక్రమణదారుల బందిలో దేవస్థాన సిబ్బంది బందించబడడం సభ్యసమాజం సిగ్గుపడే గడియలని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-రాముడి భూములకు రక్షణ కరువు**

సాక్షాత్తు శ్రీసీతారామచంద్రస్వామి వారి భూములకే రక్షణ కరువైతే ఎవరికి చెప్పుకోవాలి మహాప్రభో అని దేవస్థాన సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురుషోత్తపట్నం ప్రజలు స్థానిక అధికారుల అండదండలతో, రాజకీయ నాయకుల సహాయ సహకారాలతో సాక్షాత్తు శ్రీరాముడి భూములనే ఆక్రమించుకుని కోర్టు ఉత్తర్వులను దిక్కరిస్తున్నారని దేవస్థాన అధికారులు ఆరోపిస్తున్నారు. ఇటువంటి దాడులకు పాల్పడితే భయపడి శ్రీరాముడి భూములను వదిలి పెడతామని, అట్టి భూముల్లో రియలెస్టేట్ వ్యాపారాలు చేసుకోవచ్చునని స్థానికులు పన్నుతున్న ఎత్తులను ఎట్టి పరిస్థితుల్లో కొనసాగనివ్వమని స్వామి వారి భూములను కాపాడడంలో అవసరమైతే ఎక్కడి వరకైనా వెళ్తామని హెచ్చరిస్తున్నారు. ఆధ్యాత్మిక సంఘాలు, ధార్మిక సంఘాలు, వానర సంఘం నాయకులు, రామభక్తులు స్పందించి స్వామి వారి భూములను కాపాడాలని ఆదివారం జరిగిన సంఘటనను ముక్తకంఠంతో ఖండించి, దోషులను కఠినంగా శిక్షించే వరకు ఉద్యమించాలని దేవస్థాన సిబ్బంది కోరుతున్నారు.

**-కోర్టు ఉత్తర్వులను పాటించని ఆంధ్ర అధికారులు ..కార్యనిర్వహణాధికారి**

ఆదివారం దేవస్థాన భూముల పరిరక్షణలో భాగంగా గోశాలను సందర్శించిన కార్యనిర్వహణాధికారి, ప్రధాన అర్చకులు, సిబ్బందిపై జరిగిన దాడిపై కార్యనిర్వహణాధికారి రమాదేవి స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు జిల్లా అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు. సాక్షాత్తు అర్చకులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులం అయిన మాపై భౌతికదాడులు జరుగుతున్నా స్థానిక పోలీసు అధికారులు కానీ, రెవెన్యూ అధికారులు కానీ కనీసం నిలువరించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అనునిత్యం భగవంతుని సన్నిధిలో గడిపే ప్రధాన అర్చుకులపై దాడి అంటే సాక్షాత్తు శ్రీసీతారామచంద్రస్వామి వారిపై చేసిన దాడిగా భావిస్తున్నామని కన్నీటి పర్యంతమయ్యారు. హై కోర్టు ఉత్తర్వులను, దేవాదాయ శాఖ ఉత్తర్వులను అమలు చేయమని, సాక్షాత్తు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసిన పట్టించుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దేవస్థానంలో మహిళా ఉద్యోగులను సైతం అనరాని దుర్భాషలతో దూషిస్తూ వెంబడించి దాడులకు తెగబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన భూకబ్జాదారులపై 45 సార్లు పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా నేటి వరకు ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకపోవడంపై ఎవరి ఒత్తిడితో మాపై దాడులు నిర్వహిస్తున్నారో భక్తులే అర్థం చేసుకోవాలని అన్నారు. దేవస్థానం భూములను రక్షించుకోవడంలోను, దాతల సహకారంతో గోశాలను నిర్మించుకోవడం లోను వెనుకడుగు వేసేదేలేదని, ఇట్టి పుణ్యకార్యానికి ధార్మిక సంఘాలు, భక్తులు అండగా నిలబడాలని కోరారు.

**-తక్షణమే ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు స్పందించాలి .. మాజీ మంత్రి తుమ్మల**

దక్షిణ అయోధ్యగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన సిబ్బందిపై ఆంధ్ర ప్రాంతం అయిన పురుషోత్తపట్నం గోశాల వద్ద ఆదివారం జరిగిన, జరుగుతూ ఉన్న దాడి దేశ చరిత్రలోనే ఒక అవాంఛనీయ సంఘటన అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడి పరిస్థితులను అదుపులోకి తీసుకురావాలని దేవస్థాన అధికారులకు రక్షణ కల్పించాలని కోరారు. ఇది ఇరు రాష్ట్రాల సమస్యగా మారకముందే తగిన చర్యలు తీసుకుని దోషులను కఠినంగా శిక్షించాలని ఇరు రాష్ట్ర సీఎస్‌లను కోరినట్లు సమాచారం.

# మళ్ళీ అదే వరస

(మొదటి పేజీ తరువాయి..)

టన్నుల సరుకు వచ్చినట్లు విశ్వసనీయంగానే తెలిసింది. పక్కానికి రాని గెలలను అక్కడి రైతులు రవాణా చేశారు. ఇవన్నీ లేత తోటలే. ఇపుడిపుడే ఆ జిల్లాల్లో కొత్తగా పామాయిల్ విస్తరణ జరుగుతున్నది. ఈ కారణంచేత పరాగసపర్క సమస్యలు కూడా ఉన్నట్లు గెలలను చూస్తే అనుమానం వస్తున్నదని కొందరు అనుభవజ్ఞులైన రైతులు వ్యాఖ్యానించడం గమనార్హం. ఐతే స్థానిక ఫ్యాక్టరీ యాజమాన్యం ఈ సరుకుని తీసుకునేందుకు తొలుత తటపటాయించినట్లు సమాచారం.రాజధాని పెద్దలతో మాట్లాడితే., "పర్వాలేదు.. తీసుకోండి., అంతదూరం తెచ్చాక తీరా తిరస్కరిస్తే రైతులు నిరాశ దతారని" పెద్దలు సముదాయిస్తే స్థానిక మేనేజ్‌మెంట్‌కి తప్పింది కాదట. అయినా అందులో కొంత "రిజెక్షన్" పెట్టి సంతోషపడిపోయారని తెలిసింది. అంతే కాదు.,నారాయణ్‌పేట్-గద్వాల్ ప్రాంతాల ఆయిల్‌పాం విస్తరణ బాధ్యులకు కూడా ఫోన్‌చేసి ఇలాంటి హార్వెస్టింగ్ చేయకుండా నియంత్రించాలని సూచించినట్లు సమాచారం. ఈ క్రమంలో కొందరు రైతు ప్రముఖులు తాజా పర్యవసానంమీద పెదవి విరిచారు. ఇలా అయితే ఈ ప్రభావం అందరిమీదా పడుతుందని, రికవరీలు గణనీయంగా తగ్గిపోతా యని వారు ప్రభాతవార్త వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా ఎన్నిసార్లు దిగుమతి చేస్తున్నారో నిత్యం కాపలా ఉండలేం కదా అని కూడా నొసలు చిట్లించారు. ఇదిలా ఉంటే దీని నేపథ్యం మరెన్నో అంశాలను బయటపెడుతున్నది.

**నియంత్రించే యంత్రాంగమేది :**

గత కొన్నేళ్ళుగా తెలంగాణా ఆయిల్‌ఫెడ్ "విస్తరణ" గురించి ఉదర కొడుతున్నది. లక్షలాది ఎకరాల్లో పామాయిల్ అభివృద్ధి నిమిత్తం నిద్ర పోవడంలేదని, రాష్ట్రమంతా త్వరలో ఆయిల్ సిరులు పొంగబోతున్నాయని, ఇలా ఎన్నో ఎన్నెన్నో ప్రసంగాలు. సరే ఆమేరకు ఆచరణలో ఎంతమేర వృద్ధి సాధిస్తారనేది ఇప్పటికిప్పుడు చెప్పేదికాదు. ఆ పెద్దలు ఆశించినట్లు జరగనూవచ్చు. జరిగితే మంచిదే కూడా. ఇక్కడ వారి ప్రయత్నాన్ని విమర్శించడం సహేతుకం కాదుగానీ.,ఫెడరేషన్ వారు కొన్ని ప్రశ్నలకు ఖచ్చితంగా సమాధానం చెప్పితీరాలి. 2000 సంవత్సరంలో అప్పుడే ఈ ప్రాంతంలో పామాయిల్ సాగు వేగంపుంజుకుంటున్న దశలో నాటి ఎండి డాక్టర్ రాధ నేతృత్వంలో కెవి.రంగారెడ్డి లాంటి అధికారుల వద్ద శ్రమను ఈ సందర్భంగా ఒక్కసారి మననం చేసుకోవాలి. రైతులకు మొక్కలు ఇవ్వడమే కాదు., నాటిన నాటినుంచీ వాటి పెరుగుదల ఎలా ఉన్నది ? జబ్బులబారిన పడితే ఎలాంటి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి ? అనే అంశాలపై కాలికి బలపం కట్టుకుని తిరిగేవారు. కంటికి రెప్పలా కాపాడేవారు. మరి ఇప్పుడు లక్షల ఎకరాల్లో పామాయిల్ ని విస్తరిస్తున్నామని చెప్పుకు తిరిగే నేటి యంత్రాంగం., ఈ విషయంలో ఏమేరకు బాధ్యత వహిస్తుదో గుండెమీద చేయి వేసుకుని వారికి వారు ప్రశ్నించుకోవాలి. మొక్కలు ఇచ్చేసి చేయి దులిపేసుకుంటున్నారు. రైతాంగానికి సలహాలు సూచనలు అందక చాలా ఏళ్ల దాటింది. వారి బాధలు వారే పడుతున్నారు. మాకు ఏమాత్రం సంబంధం లేదన్నట్లుగా ఫెడరేషన్ వ్యవహారశైలి ఉన్నదా లేదా ? అసలామాటకొస్తే వీళ్ళదగ్గర., పర్యవేక్షణకు సిబ్బంది కూడా లేరు. యావత్ సమాఖ్యమీద మహా అయితే ఐదారుగురు పర్మినెంట్ సిబ్బంది ఉన్నారు. ఇందులో వచ్చే ఏడాది కొందరు రిటైర్ అయితే భర్తీ కూడా చేయరు. కార్యాలయాల నిండా ఔట్‌సోర్సింగ్‌లు కుప్పలు తెప్పలుగా కంప్యూటర్లు ముందేసుకుని పనులు చేస్తుంటారు. ఇక రైతు సమస్యలకు పరిష్కారాలు చూపేదెవరు. ఇంకో ఆసక్తికర అంశం ఏమంటే ఇదిక్కడ అప్రస్తుతమే గానీ.,"ఇద్దరు ఓఎస్‌డిలు" ఇప్పుడు సర్వాంతర్యాములనే వార్తలు వస్తున్నాయి. వాటి గురించి తరువాతి సంచికల్లో సమగ్రంగా కథనాన్ని అందించడం జరుగుతుంది. ఇంతకీ చెప్పేదేమంటే రైతులకు బాసటగా నిలిచేందుకు టిఎస్ ఆయిల్‌ఫెడ్ వద్ద సిబ్బంది లేరు. ఉన్న పర్మినెంట్లలో... నచ్చకపోతే "క్రమశిక్షణ" లో పెట్టేస్తున్నట్లు వారిలో అసంతృప్తి పేరుకుపోతున్నది. ఈ నేపథ్యంలో నారాయణ్‌పేట్-గద్వాల్ ప్రాంతాల్లోని కొత్త రైతులకు సాగు లేదా హార్వెస్టింగ్‌ల విషయాల్లో సూచనలు సలహాలు ఇవ్వడానికి మ్యాన్‌పవర్ ఎక్కడుంది గనుక. అందుకనే రైతులు ఇలా గెలలను కోస్తున్నా రు. అవన్నీ తెచ్చి ప్రాసెసింగ్ మీద తోస్తున్నారు. పోతే పోయేది రికవరీలే కదా. ఇలా చెప్పుకుం టూపోతే మరెన్నో సమస్యలు. ఎన్నని చెప్పగలం.

**లేతతోటల డాటా లేక అయోమయం :**

ప్రైవేటు కంపెనీల వారు ఒక విధానాన్ని అనుసరిస్తున్నారు. తమ పరిధిలో ప్రతీ ఏటా ఎన్ని ఎకరాల కొత్త తోటలనుంచి ఉత్పత్తులు వస్తున్నాయో వాటి వివరాలను సపరేట్‌గా రికార్డు చేసి తద్వారా రికవరీల ఎనాలిసిస్ చేస్తున్నారు. మన పబ్లిక్‌సెక్టార్‌లో ఈ పద్ధతి లేదు. వచ్చింది వచ్చినట్లు గానుగలో తోసేయడమే. ఇక్కడా మ్యాన్‌పవర్ పొట్లామే.

**పై అధికారుల అనుమతితోనే దింపుకున్నాం : మేనేజర్ కల్యాణ్**

దీనిపై అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కల్యాణ్ వద్ద ప్రస్తావించగా, హైదరాబాద్ అనుమతితోనే ఈ సరుకుని శుక్రవారం దింపుకున్నామని స్పష్టం చేశారు. హార్వెస్టింగ్ విషయంలో తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని తాను అక్కడి ఏరియా బాధ్యులను కూడా ఫోన్‌ద్వారా అప్రమత్తం చేశామని చెప్పారు. రికవరీల విషయంలో ఇబ్బంది లేదని సంతృప్తికరంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు సరియన వర్షపాతం లేని పరిస్థితుల్లోకూడా 19.01 శాతం వద్ద స్థిరపడవచ్చని ఆయన అన్నారు. లేత తోటల ఉత్పత్తుల డాటా విషయంలో ప్రత్యేక విశ్లేషణ రికార్డు చేసేందుకు తమ యూనిట్‌లో ఏర్పాట్లు చేస్తామని కల్యాణ్ పేర్కొన్నారు.

# షిరిడి మందిరంలో మహాచండి యాగం



**వైరా రూరల్,,అక్టోబర్22,ప్రభాతవార్త:** వైరాలోని షిరిడి సాయిబాబబా మందిరం నందు శ్రీదేవి శరన్నవరాత్రి సందర్భంగా మహార్నవమి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మహార్నవమి సందర్భంగా శ్రీమహిషాసురమర్ధిని అవతారం రోజున ప్రాత:కాల పూజ అనంతరం గోమాత పూజలు నిత్య హోమములు నిర్వహించారు. ఉదయం 10గంటల నుండి షిరిడి సాయి మందిరంలో మహా చండి హోమం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మహా చండీ హోమంలో భక్తులు కుటుంబ సమేతంగా



పాల్గొన్నారు. ఆదివారం 12గంటల30 నిముషాలకు పూర్ణహుతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం మహాచండి హోమం కార్యక్రమాలు ముగిశాయి. చండీ హోమంలో పాల్గొన్న వారికి స్వామి వారి శేష వస్త్రములు ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు వితరణ చేశారు. ఈ పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు రంగుబట్ల ప్రసాద్‌శర్మ, తాటికొండల ఆదిత్య అనంతరామశర్మ ఆధ్వర్యంలో అర్చకులు కార్యక్రమం నిర్వహించారు. ఈ మహాచండీయాగంలో అమ్మవారి విగ్రహ దాతలు మాదినేని దుర్గాప్రసాద్, సునీత దంపతులు మిద్దె చిన్న సుబ్బారావు, వెంకటరమణ దంపతులు, ఆలయ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, దంపతులు కొణతాలపల్లి సుజిత్ దంపతులు యాగం నిర్వహించారు. నిర్వాహకులు లగడపాటి బోస్, తల్లపురెడినడ గోపాలకృష్ణారెడ్డి, నల్లమోతు వెంకటేశ్వరరావు, చిట్యాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురంలో పంచపాండవులకు ఎమ్మెల్యే హరిప్రియ ప్రత్యేక పూజలు

**కామేపల్లి, ప్రభాతవార్త:** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆదివారం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచపాండవులకు



ప్రత్యేక పూజలు చేసి సద్దుల బతుకమ్మ సంబురాల్లో ఎమ్మెల్యే పాల్గొని మహిళలతో కలిసి ఆడిపాడారు. అనంతరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు, ఉప సర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, ముదిరాజ్ సంఘం నాయకులు కొమ్ము నాగేశ్వరరావు, ఐతనబోయిన



విఠల్‌రావు, నాగేశ్వరరావు, శివ, రమేష్, ఉపేందర్, శీలం పుల్లయ్య, ధనియాకుల మాధవరావు, చల్లా హరి, దూగంట్ల వీరన్న, దండగల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ





**కామేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** కామేపల్లిలో మండలంలో సద్దుల బతుకమ్మ పండుగను 9వ,రోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. చివరి పండుగ రోజు అన్ని పూలతో బతుకమ్మను మహిళలు పెద్దగా పేర్చారు. బతుకమ్మ పక్కన చిన్నగా గౌరవమ్మను కూడా తయారు చేసి చాలా జాగ్రత్తగా ఎత్తుకొని బతుకమ్మను వేసిన తర్వాత గౌరమ్మను పూజించి పసుపును వారి చెంపలకు రాసుకున్నారు. అలాగే సొంత ఊరికి చేరుకున్న ఆడపిల్లలు అందరూ కలిసి ఆనందంతో బతుకమ్మను ఆడుకొని చెరువలో వదిలారు. తొలుత భారీ ఊరేగింపులతో బతుకమ్మను చివరి రోజు ఊరుగింపు కార్యక్రమాలు నిర్వహించారు. పండితాపురంలో ఘనంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలతో మహిళలతో కలిసి ఆడిపాడారు. కోలాట ప్రదర్శనలో పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# కోదండ రామాలయంలో అన్నదానం

**వైరా రూరల్,,అక్టోబర్22,ప్రభాతవార్త:** వైరా కోదండ రామాలయంలో సద్దుల బతుకమ్మ దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని 5వ వార్డులో ఉన్న కోదండ రామాలయంలో మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులను ఆలయ చైర్మన్‌ను వారు అభినందించారు. కులమతాలకు అతీతంగా అన్నదానం చేయడం ఒక మహా యజ్ఞం లాంటిదని, అన్ని దానాల కన్నా అన్నదానం చేయడం గొపనప కార్యక్రమం అని అన్నారు. భక్తులు కోరిన కోర్కెలు చల్లని తల్లి దుర్గమ్మని అన్నారు. దుర్గాదేవి నవరాత్రులు పురస్కరించుకొని మహాదానం చేపట్టడం గొప్ప కార్యక్రమం అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, కమిటీ సభ్యులు నవరాత్రులకు సహకారం అన్ని విధాల సహకరించిన ధధాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు కట్టా కృష్ణార్జున్‌రావు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, బాణాల వెంకటేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, మిట్టపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి వెంకటరమణ, లగడపాటి కృష్ణమోహన్, మాఇనేని కిషోర్, మిట్టపల్లి కిరణ్, పెనుగొండ ఉపేంద్రరావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి నర్సింహారావు, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి మంజుల, మిట్టపల్లి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ దుర్గాదేవి ఆశీస్సులు పొందుకోవాలి



**కొణిజర్ల,అక్టోబర్22,ప్రభాతవార్త:** దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలో గల పాత కాచారం గ్రామం నందు ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం ఏర్పాటు చేసిన మండపం నందు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గామాతకు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పలువురు గ్రామస్థులకు వడ్డించారు. ఈ సందర్భంగా బతుకమ్మ కమిటీ వారు మాట్లాడుతూ ప్రజలందరూ దుర్గామాత ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, దేవి నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలకు మహార్ధశ



**డోర్నకల్, అక్టోబర్22, ప్రభాతవార్త** బిఆర్ఎస్ పార్టీ సిఎం కేసిఆర్ నాయకత్వంలోనే ముస్లిం,మైనార్టీలకు మహర్ధశ కలిగిందని మున్సిపల్‌చైర్మన్ వాంకుడోతు వీరన్న అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడుతూ. రెడ్యానాయక్‌తోనే డోర్నకల్‌లో అభివృద్ధి సాద్యం అన్నారు. మైనార్టీలకు కబరస్తాన్‌కు రూ.50లక్షలు కేటాయించారన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్‌కు అండగా ఉండిభారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కోటిలింగం, సురేందర్, సుల్తానా, శరత్, అశోక్, జనార్ధన్, అజీద్‌మియా, గౌస్‌పాషా, సలీంపాషా, రజాలీ, వాజీద్, జంబు, జావిద్, అఖిల్ పాల్గొన్నారు.




## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా మంగుంట మండల వాస్తవ్యులు ఏ.నాగభూషణమ్మ రూ.1లక్ష విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈమె ముందుగా ఈ విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శాలువాతో సత్కరించి శ్రీస్వామి ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ గావించారు.

## వీరలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన మహాలక్ష్మిఅమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో ఉన్న బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి అమ్మవారి మండపంలో అమ్మవారు ఎనిమిదవ రోజు అయిన ఆదివారం విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి మండప కమిటీ ఏర్పాటు చేసిన మండప పూల అలంకరణ, అమ్మవారిని కూర్చోబెట్టడానికి ఏర్పాటు చేసిన ఉయ్యాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగా అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపంలో మహిళా భక్తులకు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవకమిటీ సభ్యులుగా రామా, అశోక్, అరుణ్, రామకృష్ణ, అనిల్, దత్తు, సత్తి, లక్ష్మణ్, సాయి గణేష్, చరణ్ సాయి, చెన్నై చంటి, మణి తదితరులు వ్యవహరించారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిన్న నల్లబెల్లి గ్రామానికి చెందిన కొడి కృష్ణను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆయన స్వగ్రామంలో కలిసి, పరామర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయాలని, గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆయనను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, దర్సి సాంబశివరావు, కనుబుద్ధి దేవ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మోరంపల్లి బంజర్ గ్రామంకు చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఆ గ్రామానికి చెందిన శనగా జ్వలితకు పై చదువుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. జ్వలిత నేరుపేద కావడం వలన ఆమె తండి శనగ ముత్తయ్య ఆటో నడుపుతూ, తల్లి రోజు కూలీ పని చేస్తూ వారికి వచ్చే చాలి చాలని సంపాదనతో జ్వలితను బీ.కామ్(సీఏ) మొదటి సంవత్సరం, వారి పెద్ద కుమార్తె హన్సికను బీ టెక్ ద్వితీయ సంవత్సరం చదివిస్తున్నారని, ఇద్దరికీ కాలేజీ ఫీజులు లేకున్నా కానీ హాస్టల్ ఫీజు, బుక్స్‌కు ఇబ్బంది పడుతున్నారని తెలిసి వారికి నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండ రెడ్డి మాట్లాడుతూ.. జ్వలితకు చదువుపై ఉన్న ఆసక్తి చూసి ఎంతో సంతోషంగా ఉందని, ఆమె చదువుకు వారి పేదరికం ఏ రోజు కూడా ఇబ్బందిగా ఉండకూడదనే ఆలోచనతో తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి మేము ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే పేదవారికి విద్య, వైద్యం కొరకు సహాయం చేయడానికి మా నేస్తం ట్రస్ట్ ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, సెక్రటరీ ఇండ్ల వెంకట రాజేష్, ట్రస్ట్ సభ్యులు కైపు మహేశ్వర రెడ్డి, కామిరెడ్డి వెంకట రామిరెడ్డి, సంకా సురేష్, సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండా రెడ్డి, డి.బాల నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

సారపాక, ప్రభాతవార్త:



మండలంలోని సారపాక సాకేతపురి వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో అష్టాదశ 18వ శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఆదివారం దుర్గాదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారి వివిధ రంగలు గాజులతో, పుష్పాలతో అలంకరించారు. సుమారుగా 40 మంది మాతలు ఈ పూజలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. పాకాల దుర్గాప్రసాద్, లక్ష్మి దపంతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, అనంతరం 25వ తేదీ బుధవారం జరిగే అమ్మవారు ఊరేగింపులో పాల్గొనే మహిళ మూర్తులకు, అమ్మవారి పాదాల చెంత ఉంచి పూజ చేసిన పసుపు, కుంకుమ, గాజులు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాకేతపురి వర్తక సంఘం, ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, ట్రెజరర్ గోపి కిషోర్, సభ్యులు గోవర్ధన్, కమల్ సాహు, సింగమనేని భాస్కర్, కైఫ్ అంకిరెడ్డి, తవిటిశెట్టి లక్ష్మీ నారాయణ, అందే శివశంకర్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ జయంతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



ఏఎస్‌పీ, ఏవీఎస్‌పీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని సింగావరం గ్రామంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సొందిమల్లు దొర, నూప సీతయ్యల ఆధ్వర్యంలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతి ఆదివాసీ కొమరం స్ఫూర్తితో ఉద్యమించాలని, ఆదివాసీ హక్కులు చట్టాలు అమలుకు పోరాడాలని పిలుపునిచ్చారు. నూప చిట్టిబాబు, వక్స సర్వేశ్వరరావు, సొండి వెంకటేష్, కల్లూరి మురళి, రాము తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ మండల నాయకులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు వినూత్న రీతిలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా స్థానిక మిల్లు సెంటర్‌లో పినపాక నియోజకవర్గం ప్రచార కర్త షాపిర్ బాష కరపత్రం అందించారు. బీఆర్ఎస్ పార్టీని కార్గు గుర్తుకి ఓటు వేసి రేగా కాంతారావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల ప్రభాతవార్త:



మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు అన్నదానం ప్రతి ఆదివారం అన్నదానం 101 వారం కార్యక్రమంలో భాగంగా కుక్కల శ్రీనివాస చక్రవర్తి వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె, అల్లుడైన లిఖిత, సత్యేంద్ర కుమార్ దంపతుల రూ.4వేల వితరణతో ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు చర్ల గాంధీ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది. ఈ విధమైన అన్నదానాలలో తమ తమ శుభ కార్యాలను ఈ పేదవారి దీవెనలతో జరుపుకోవాలని చైర్మన్ నీలి ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డి రమణరావు, సూరిబాబు, పరిటాల రమణ, జవ్వాది సతీష్, బొక్క శ్రీనివాసరావు, మర్ల ప్రసాద్, దొడ్డ ప్రభుదాస్, కొమారి శ్రీను, గొమ్ముగూడెం చారి, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## అభినందన సభలో తాతోలు దుర్గాచారికి ఘన సత్కారం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

ప్రజా జీవన పయనంలో ఆర్టీసీ సేవలు అమోఘమైనవని, అట్టి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో కండక్టర్‌గా సుదీర్ఘ కాలం విధులు నిర్వహించిన తాతోలు దుర్గాచారి ఏడీసీగా పదోన్నతి పొందిన సందర్భంగా ప్రమీలా సాహిత్య సాంస్కృతిక సేవా సమితి భద్రాచలం వారు ఆదివారం ఘనంగా సత్కరించారు. సోంపాక సీత అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిధిగా హాజరైన భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ వంగర రామారావు మాట్లాడుతూ.. తాతోలు దుర్గాచారి కండక్టర్‌గా సేవలందించి, ఏడీసీగా పదోన్నతి పొందడం సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రవృత్తిగా సాహిత్యసేవలో కవిగా సమాజంలో గుర్తింపు తెచ్చుకోవడం గర్వంగా ఉందన్నారు. ప్రధాన వక్తగా హైదరాబాద్ నుంచి విచ్చేసిన ప్రముఖ పద్య కవి డాక్టర్ రాధశ్రీ తెలుగు భాషకే సొత్తు అయిన పద్యం తరతరాల తెలుగు వాడి వైభవం అంటూ సభలో పాల్గొన్న అందరిపైన ఆసువుగా పద్య ధారణ చేయడం సభికులందరినీ ఆకట్టుకుంది. సంస్థ బాధ్యులుగా దుర్గాచారి కుమార్తెలు అనూష, నీహారిక, వెంకట సాయిలు నిర్వహించారు. అనంతరం జరిగిన కవి గాయక సమ్మేళనంలో మిరియాల శివ, కె.నాగలోఇ్మ, కె.కనకదుర్గ, వై.బాల సతీష్‌కుమార్, ఉమా తదితరులు కవితాగానాలతో సభను అలరించి, సత్కరించారు. చివరగా కవి గాయకులను సన్మానించారు.



## కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



ఎలిగేడు,ప్రభాతవార్త :

ఆదివారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు స్వగృహములో సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బల్మూరి వెంకటరమణరావు,పెద్దపల్లి మండలం కాల్వశ్రీరాంపూర్ మండలానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 20 మంది నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరారు. వీరికి విజయ రమణారావు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



జూలపల్లి,ప్రభాతవార్త :

సద్దుల బతుకమ్మ వేడుకలు,ఈ మేరకు ఆదివారం రోజున ఆదివారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో పలు గ్రామాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో రామ రామ ఉయ్యాలో అని పాటలు పాడుకుంటూ,బతుకమ్మ పాటలతోఓ ఆటలు ఆడారు. అనంతరం వాయున్యం ఇచ్చుకుంటూ,సత్తు ముద్దలను పంచిపెట్టారు.

## శ్రీధర్‌బాబు గెలుపే ధ్యేయంగా పనిచేస్తా



మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీదర్‌బాబు గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ డివిజన్ అద్యక్షుడు మాచిడి రవితేజగౌడ్ అన్నారు. ఆదివారం మంథని పట్టణంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో డివిజన్ బిసిసెల్ అద్యక్షునిగా నియామాక పత్రాన్ని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామాకానికి సహకరించిన బిసిసెల్ నాయకులు గోటికార్ కిషన్, పెండ్యాల మహేష్‌గౌడ్‌లతో పాటు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గలోని బిసిలందరిని ఏకతాటి పైకి తీసుకచ్చి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును అధిక మోజార్టీతో గెలిపించుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా నాయకులు జనగామ నర్సింగరావు, నూకల బానయ్య, కుడుదుల వెంకన్న, జమీల్ అహ్మద్ పేరవేన లింగయ్యయాదవ్, ఎరుకల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవాలయంలో వైభవంగా గోపాలకాల్వలు

మంథని - ప్రభాతవార్త



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజైన ఆదివారం మంథని పట్టణంలో మహా లక్ష్మి అమ్మవారి ఉత్సవ విగ్రహన్ని పట్టణంలో ఊరేగించి గోపాలకాల్వలను నిర్వహించారు. రావులచెరువు కట్టవీధినుండి పట్టణ పురవీధుల నుండి అమ్మవారిని శోభాయాత్ర నిర్వహించారు. మందాట, తమ్మచెరువుకట్ట, పెంజరుకట్ట, లక్ష్మినారాయణస్వామి దేవాలయం వద్ద గోపాలకాల్వలో భాగంగా ఊట్టికొట్టారు ఈ సందర్భంగా మహిళలు, పిల్లలు నృత్యాలు, కోలాటాలు నిర్వహించారు. శ్రీధర్‌బాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## వైభవోపేతంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పలు దుర్గామాత మండపాల వద్ద దేవీ శరన్నరాత్రోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక శ్రీశివమార్కండేయ కోటి నవదుర్గాలయం, త్రిశక్తి



ఆలయం, కల్లూర్‌రోడ్ దుర్గాలయ మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, సామూహిక కుంకుమార్చనలు చేపట్టారు. త్రిశక్తి మాతాలయంలో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈ వేడుకల్లో కోరుట్ల ఎమెమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆయన సతీమణి సరోజనలు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండపాల నిర్వాహకులు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ, గజ వాహనాలపై ఊరేగిన శ్రీవారు



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

దసరా నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో ఆంజనేయ వాహనంపై, శ్రీఅష్టలక్ష్మీ ఆలయంలో గజ వాహనాలపై ఊరేగించారు. ఈ సందర్భంగా శ్రీవేంకటేశ్వరాలయంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు స్వామివారికి మంగళహారతులతో ఘన స్వాగతం పలుకగా, స్వామివారిని పుర వీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆలయ అర్చకులు మధుసూదనాచారి, ఇందుర్తి లక్ష్మీనర్సిహాచారి, నిర్వాహకులు బూర్గ రామస్వామిగౌడ్, భూంరెడ్డి, మోహన్, గంగాధర్ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి కవితకు లేదు



కోరుట్ల, ప్రభాతవార్త

దేశ స్వాతంత్ర్య కోసం తమ సర్వసాన్ని త్యాగం చేసి సంవత్సరాల తరబడి జైలు జీవితాన్ని గడిపినటువంటి గాంధీ, నెహ్రూ కుటుంబం త్యాగాలకు మారుపేరని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి పదవిని సైతం త్యాగం చేసి ప్రజల కోసం రాజకీయాలు చేస్తున్నారని, పదవుల కోసం కాదని, అటువంటి రాహుల్‌గాంధీపై కవిత విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, టీఆర్ఎస్ పార్టీకి త్వరలోనే బుద్ధి చెదుతారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన జెడ్పిటిసి..



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ప్రతిష్టింపజేసిన దుర్గామాతను జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. దుర్గాదేవి విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారం జమ్మికుంట మండల జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం దుర్గామాత నవరాత్రి ఉత్సవ కమిటి సభ్యులకు రూ. 5000 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, జమ్మికుంట హమాలీ వర్కర్స్ లేబర్ యూనియన్ అధ్యక్షులు వొల్లాల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మహమ్మద్ రహమాన్, పంజాల ప్రవీణ్, రైతు సమన్వయ, కమిటి అధ్యక్షులు కస్తూరి రాములు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ఓడితల ప్రణవ్‌బాబుకు.. విజయతిలకం దిద్దిన మహిళలు..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలో ఆదివారం రాత్రి జమ్మికుంట కళాశాల మైదానంలో అట్టహసంగా జరుగుతున్న బతుకమ్మ ఆట, పాటల ఉత్సావాల్లో మహిళందరికి అభివాదం చేసి, సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన సింగపూర్ రాజేశ్వర్‌రావు మనమడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడితల ప్రణవ్‌బాబుకు మహిళలు సాధార స్వాగతం పలికారు. ఆటలాడుతున్న మహిళలలో కొందరు తల్లులు బతుకమ్మల మీద ఉన్న గౌరమ్మ తల్లి దగ్గరి కుంకుమ తీసి, ప్రణవ్‌బాబుకు నుదుటన విజయ తిలకం దిద్దారు. మైదానంలో ఒక్కటేసారి నినాదాలతో హోరెత్తిపోయాయి.

మీ అందరి ఆశీస్సులతో చిన్నవాన్నైన మీ బిడ్డను ఆశీర్వదించండి నేను మీ పట్ల నాయకునిగా చలమని కాను, నియోజకవర్గ ప్రజల సేవకునిగా, మీ వద్ద పేరు తెచ్చుకుంటాను. నాకు ప్రజల సేవే ముఖ్యం. నియోజకవర్గ గ్రామాల అభివృద్దే ముఖ్యం.

నాకు ఇతర రాజకీయ పార్టీలతో కక్షలు, కారపన్యలు లేవు. నాకు డబ్బు సంపాదన అంతకన్న అవసరం లేదు. నా తాత సింగాపూర్ రాజేశ్వర్‌రావు ఆశయాల కొనసాగింపుకు మీ బిడ్డగా మీ సేవ చేసుకోవడానికి



ముందుకు వచ్చాను నన్ను ఆధారించండి.. ఆశీర్వదించండి. మీ ఋణం తీర్చుకునే బాధ్యత కల్పించండి అంటూ ప్రణవ్‌బాబు మాట్లాడిన మాటలు బతుకమ్మ ఆడుతున్న మహిళలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇంక నేను చాలా ప్రాంతాలు తిరిగేది ఉంది. నా తల్లులను, నా అక్కలను, నా చెల్లెమ్మలను కలిసేది ఉంది. అంటూ అక్కడి నుండి వెళ్లిపోయారు. ప్రణవ్‌బాబు వెంట యండి సలీంపాషా, సుంకరి రమేష్, ఎగ్గటి శ్రీనివాస్, ఇమ్రాన్, సత్తిరెడ్డి, పూదరి శివ, రేణుకగౌడ్, సన్నిలతో పాటు పలువురు పాల్గొన్నారు.




## అమ్మవారిని దర్శించుకున్న కామేష్

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 22 - (ప్రభాతవార్త):



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మేదరబస్తీ ఏరియాలోని అమ్మవారిని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ దర్శించుకొని పూజలు చేశారు. అమ్మవారి దయ ఉంటే నియోజకవర్గ ప్రజలందరూ చల్లంగా ఉంటారని వేడుకున్నారు.

## గణేష్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 22 - (ప్రభాతవార్త):



ఎంజీరోడ్‌లోని గణేష్ టెంపుల్ ఆవరణలో ఉన్న స్వర్ణదుర్గ అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఎనిమిదవ రోజు అమ్మవారు మహాకాళికా దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబురాల్లో కొల్లు పద్మ

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 22 - (ప్రభాతవార్త):



జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు ఎంపీటీసీ కొల్లు పద్మ సద్దుల బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. చివరిరోజు కనివిని ఎరుగని రీతిలో సద్దుల సంబురాలు జరిగాయి. తెలంగాణ పూల జాతర పూలనే పూజించే పండుగ ఈ సద్దుల బతుకమ్మ పండుగ రోజున తీరొక్క పూలతో అమ్మవారిని కొలవడం జరుగుతుందని అన్నారు. అమ్మవారికి చీరా, సారె పెట్టి పూజలు చేసి గంగమ్మ ఒడికి చేర్చారు.

## జనహిత ప్రాంగణంలో చివరిరోజు బతుకమ్మ సంబురాలు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 22 - (ప్రభాతవార్త):



డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో జనహిత ప్రాంగణంలో చివరిరోజు సద్దుల బతుకమ్మ సంబురాలు జరిగాయి. బతుకమ్మ వేడుకలకు తరలి వచ్చిన మహిళలకు డాక్టర్ గడల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. ట్రస్టు మేనేజర్ చంద్రగిరి అంజి, ప్రభాకర్, ట్రస్టు కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, కాంపెల్లి కనకేష్ పటేల్, ఆరెల్లి శ్రీనివాస్, నరేష్, నాగేశ్వరరావు, కనకయ్యలు పాల్గొన్నారు.

# పోలీస్ వర్సెస్ మీడియా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

- విన్నర్స్‌గా పోలీస్ టీం

కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 22 - (ప్రభాతవార్త):

పోలీస్ వర్సెస్ ప్రింట్ మీడియా జట్ల మధ్య ఆదివారం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌ను డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ప్రారంభించారు. పోలీసులు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. మొత్తం 20 ఓవర్లకు 217 పరుగులు చేశారు. సీఐ రాజువర్మ 83 పరుగులు, ట్రాఫిక్ ఎస్సై నరేష్ 72 పరుగులు చేశారు. మీడియా జట్టులో రాము 41, శంకర్ 31, రాజేష్ 33 పరుగులు చేశారు. మొత్తం 20 ఓవర్లకు 138 పరుగులు చేశారు. విన్నర్‌గా పోలీస్ టీం నిలిచింది. జూలూరుపాడు సీఐ శ్రీనివాసరావు కెప్టెన్‌గా ఉన్నారు. మీడియా జట్టుకు కెప్టెన్‌గా కుమార్ ఉన్నారు. ఈ క్రికెట్ మ్యాచ్‌లో చుంచుపల్లి సీఐ పెద్దన్న కుమార్, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, టూటౌన్ సీఐ రమేష్, త్రీటౌన్ సీఐ మురళి, సీఐ నాగరాజు, ఎస్సైలు సంతోష్, శ్రీనివాస్, ఎస్పీ పీఆర్‌వో శ్రీనివాస్, డేవిడ్ జాన్సన్, మీడియా నుంచి ఆంధ్రజ్యోతి రామారావు, ఉదయ్, కల్లోజి శ్రీనివాస్, ప్రవీణ్, నరసింహా, బబ్లూ, భాస్కర్, సురేష్, శివ, ఈశ్వర్, సతీష్‌లు ఉన్నారు.



## టిక్కెట్ టెన్షన్... కాంగ్రెస్‌లో ఇంకా ఎదురుచూపులే

- దసరా తర్వాతే అభ్యర్థుల ప్రకటన

ఉంటుందంటున్న పార్టీ వర్గాలు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 22 - (ప్రభాతవార్త):



తెలంగాణ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థుల ఖరారు మరింత జాప్యం అవుతోంది. ఇప్పటికే 55 స్థానాలను అభ్యర్థులుగా ప్రకటించినా, మిగతా సీట్లపై సస్పెన్షన్ ఇంకా కొనసాగుతూనే ఉంది. మిగిలిన స్థానాల అభ్యర్థుల జాబితాను శనివారం ఒకేసారి తుది జాబితా ప్రకటిస్తానతమని కాంగ్రెస్ పెద్దలు మొదట పేర్కొన్నా వామపక్షాలతో పొత్తు, మిగతా అభ్యర్థుల ఖరారుపై కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. కొన్ని నియోజకవర్గాల్లో విపరీతమైన నెలకొన్న పోటీనే ఈ పరిస్థితికి కారణమని టీపీసీసీ వర్గాలు చెప్తున్నాయి. దాదాపు 20 నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపికపై స్క్రీనింగ్ కమిటీ సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగినట్లు సమాచారం. దోర్నకల్, ఇల్లెందు లాంటి మరికొన్ని స్థానాల్లో అబ్యర్థుల ఎంపిక భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు సమచారం. ఆయా నియోజకవర్గాల్లో వలస వాదులు కాంగ్రెస్ వాదులనే వాదన కొనసాగుతోంది. ఈ పరిణామాల వల్ల హస్తం ఆశావాహుల్లో ఆందోళన నెలకొంది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ నామోదర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య పేర్లనే ఖరారు చేసి ఉంచవచ్చుననే చెప్తున్నారు. ఈ ఆశావహుల్లో ఇల్లెందు నియోజకవర్గం టిక్కెట్ ఎవరికి వర్తిస్తుందో దసరా తర్వాత వచ్చే రెండో జాబితా వరకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఓటరు మహాశయులు వేచి చూడాల్సిందేమరి..

## ఇల్లెందులో మళ్లీ కాంగ్రెస్‌దే గెలుపు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 22 - (ప్రభాతవార్త):



ఇల్లెందు నియోజకవర్గంలో మళ్లీ కాంగ్రెస్‌దే గెలుపు అని కాంగ్రెస్‌పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఆంగోత్ నామోదర్ నాయక్ అన్నారు. పార్టీలో కష్టపడిన సీనియర్ నాయకులకు అవకాశం ఇవ్వాలని, యువతరం అంతా కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతోందని, మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కాలం నుంచి గోనెల నారాయణ, గోనెల నరేందర్‌ల శిష్యునిగా రాజకీయ ప్రస్థానం 1985 నుంచి మొదలు 1999 నుంచి ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే బీఫాం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తనకు పార్టీ టిక్కెట్ ఇవ్వాలని, నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకులకు, ప్రజాదరణ ఉన్న వారికే టిక్కెట్ ఇవ్వాలని అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం రాక కోసం ఎదురుచూస్తున్నారని, అభివృద్ధి సంక్షేమం ప్రజలకు సుపరిపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## పల్లాను అధిక మెజార్టీతో గెలిపిస్తాం

బచ్చన్నపేట, అక్టోబరు 22 (ప్రభాతవార్త) :

జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తామని తమ్మడపల్లి బీఆర్ఎస్ నాయకులు చింతల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మట్టి బాలరాజు అన్నారు. ఆదివారం తమ్మడపల్లి గ్రామానికిచెందిన బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు ముక్కెర తిరుపతిరెడ్డి ముఖ్య అనుచరుడు మేకల రమేష్ రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి మరనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను చూసి ఎంతోమంది బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. మట్టిరాజు, జేరిపోతుల మధు, దొమ్మాట మల్లేశం, ఆకుల శ్రీనివాస్, దాసరి సిద్దారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

చిల్పూర్, అక్టోబరు 22 (ప్రభాతవార్త) :

చిల్పూర్ మండలంలో తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగ రంగురంగు పువ్వులతో పచ్చని ఆకులతో తీరొక్క పువ్వుతో కొలిచే ఆడబిడ్డల బతుకమ్మపండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రధాన చెరువు దగ్గరలో, వాడవాడన బతుకమ్మలను ఒక్కచోట పెట్టి కోలాటాలు, పాటలతో మహిళలు, యువతులు, చిన్నారులు ఉత్సాహంగా సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేసి ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కాగా, బతుకమ్మ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## మండల ప్రజలు దసరా వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

బచ్చన్నపేట, అక్టోబరు 22 (ప్రభాతవార్త) :

బచ్చన్నపేట మండల ప్రజలు సద్దుల బతుకమ్మతోపాటు దసరావేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని బచ్చన్నపేట ఎస్ఐ కె.సతీష్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళలు జాగ్రత్తగా ఉండాలని, యువకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని, పండుగను సంతోషంగా జరుపుకోవాలని, చట్టరీత్యా ఎవరైనా అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియచేశారు.

## జానమ్మ మృతిపట్ల నివాళులర్పించిన పెద్దికృష్ణమూర్తి

దేవరుప్పుల, అక్టోబరు 22 (ప్రభాతవార్త) :

మండలంలోని కడవెండి గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు పెద్ది శ్రీను తల్లి జానమ్మ మృతిచెందగా ఆమె భౌతికకాయాన్ని మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థికసాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ద్యావర అనిల్, రెడ్డిరాజుల రమేష్, గనుపాక ప్రదీప్, మాచర్లసురేష్, కడవెండి గ్రామపార్టీ అధ్యక్షులు చెన్నూరి రాంబాబు, మాసంపల్లి మహేందర్, ఐలయ్య,పాల్గొన్నారు.

# ప్రజలు మార్పును కోరుకుంటున్నారు : కామేష్

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:

కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో ఎన్నికల ప్రచారం చేశారు. వార్డు ప్రజలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండు సార్లు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చి తప్పు చేసినట్లు ప్రజలు భావిస్తున్నారని, అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తే నియోజకవర్గంలో అవినీతి తీవ్ర స్థాయిలో పెరిగిందని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు అందినకాడికి దోచుకోవడం చేస్తున్నారని అన్నారు. మూస ధోరణిలో ఓట్లు



వేయడం వల్లే కొత్తగూడెం అభివృద్ధి ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి అంటే బీఎస్పీ చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, కోటి, అరవింద్‌లు పాల్గొన్నారు.




## ఎడవల్లికి సీటు కేటాయించాలి : కుషాల్

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్‌కి ఊపిరి పోసింది, కష్టకాలంలో తన భుజాలపై వేసుకొని పార్టీని ముందుకు నడిపించింది ఎడవల్లి కృష్ణ అని, ఆయనకు సీటు కేటాయించాలని సుజాతనగర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా కుషాల్ అన్నారు. పాత అంజనాపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎడవల్లి కష్టకాలంలో పార్టీకి చేదోడు వాదోడుగా ఉన్నారని, తన భుజాలపై పార్టీ బాధ్యతలు వేసుకొని గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేశారని, ఆయన లేకపోతే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి ప్రశ్నార్థకం అయ్యేదన్నారు. ఎన్నికల సమయంలో సీటు కోసం ఆశించి వచ్చిన నాయకుల వల్ల పార్టీకి నష్టమే కానీ లాభం ఉండదన్నారు. ఎడవల్లికి సీటు కేటాయిస్తే గెలుపు ఖాయమని చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు

చంద్రుగొండ, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలం దామరచర్ల సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ ఔరంగాబాద్ రాము (44) మృతి చెందగా క్లీనర్ నాగ, శ్రీనుకు గాయాలయ్యాయి. చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్‌టీఆర్ జిల్లా వీర్లపాటు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన రాము మృతి చెందాడు. కొండపల్లి నుంచి రాయపూర్ వెళ్తున్న సిమెంట్ రేకుల లోడు లారీ చంద్రుగొండ మండలం దామరచర్ల సమీపంలో రహదారిపై వచ్చిన గేదెలను తప్పించబోయి డ్రైవర్ విద్యుత్ స్తంభానికి ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో రహదారిపై పడ్డ రాము తలకు తీవ్రమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ విద్యుత్ ప్రసారం అయి లారీకి మంటలు వ్యాపించాయి. లారీకి చెందిన పది టైర్లు దగ్ధమయ్యాయి. కొత్తగూడెం ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసింది. ఈ ప్రమాదంలో లారీ క్లీనర్ నాగ శ్రీనుకు గాయాలయ్యాయి. క్లీనర్ శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## కొమరం భీమ్‌కు ఘనంగా నివాళులు

### బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి నివాళులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



భూమి కోసం, గిరిజనుల హక్కుల కోసం సాయుధ పోరాటం చేసిన యోధుడు కొమరం భీమ్ అని, ఆయన స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని బిఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణ మూర్తి అన్నారు. కొమరం భీమ్ జయంతి సందర్భంగా లక్ష్మీనగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొమరం భీమ్ చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మీ, కార్యదర్శి కణితి రాముడు, ఎండి.జానీ పాషా, తునికి కామేశ్వరరావు, సోడి తిరుపతిరావు, కామేల్ల శ్రీనివాసరావు, పొడియం సుబ్బారావు, శ్రీధర్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య సమక్షంలో ఆదివారం మనుబోతుల చెరువు కాలనీకు చెందిన వారు వివిధ పార్టీల నుండి 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మనుబోతుల చెరువు కాలనీకి చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై పార్టీలు చేరడం జరిగిందని పార్టీలో చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచల మండల కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్ గౌడ్, బత్తుల తిరుపతయ్య, అన్నెం వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ ఎంఎస్యుఐ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డిస్టిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు, రాసమల్ల రాము, పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్, బలభద్రి మని, మహిళా కాంగ్రెస్ నాయకులు సత్యవతి, రూపా దేవి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా సైకిల్ యాత్ర

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ద్వదశ జ్యోతిర్ లింగ క్షేత్రం, సహస్ర లింగం చిన్న అరుణచల వ్యవస్థాపకుడు శివనాగస్వామి చేపట్టిన 350 కిలోమీటర్ల సైకిల్ యాత్రను ఆదివారం విజయవంతంగా పూర్తి చేశారు. చిన్న అరుణచలంలో ఉత్తర గోపురం నిర్మాణానికి ఆయన కొండగట్టు నుండి చిన్న అరుణచలం నర్సాపురం వరకు సైకిల్ యాత్ర విక్షటన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కొండగట్టు, వేములవాడ, కరీంనగర్, వరంగల్, ఇల్లందు, కొత్తగూడెం, భద్రాచలం మీదుగా దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం చేరుకున్నారు. చిన్న అరుణచలం క్షేత్రంలో ఉత్తర గోపురం నిర్మాణానికి భక్తులు తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మేనిఫెస్టోను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు చేసే మేలు గురించి బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో గురించి ఇంటింటికి తిరిగి వివరించాలని దుమ్ముగూడెం గ్రామ శాఖ నాయకులు కొత్తూరి సీతారామారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం గ్రామ శాఖ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలోని పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపుకోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, ఎన్నికల తర్వాత చేబట్టబోయే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు తెలిపారు. ఆ పార్టీ నాయకులు తెల్ల శేఖర్, బర్రి నర్సింహారావు, గోర్స అశోక్‌కుమార్, చిట్టిబాబు, వేముల వెంకటేశ్వర్లరావు, లంకా శివ, సందీప్ కుమార్, నక్క సత్యనారాయణ, చంద్రశేఖర్, పూజారి రాజేష్, భైరెడ్డి విశ్వ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి: ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:



ఏసుక్రీస్తు దయతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పోస్టాఫీస్ సెంటర్‌లోని సీఎస్ఐ చర్చిలో ఆదివారం ప్రార్థనలో పాల్గొని అయ్యగారి దీవెనలు అందుకున్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కాసుల వెంకట్, మున్సిపల్ కౌన్సిలర్లు పల్లపు లక్ష్మణ్, అంబుల వేణు, పరమేష్ యాదవ్, కేకే శ్రీను, కొండ స్వామిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వనమాను కలిసి మద్దతు తెలిపిన 90 మంది ప్రజా ప్రతినిధులు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 22 - ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజక వర్గంలోని సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలంలోని సుమారు 90 మంది ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే వనమాను కలిసి వారి మద్దతు తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో కష్టపడి వనమాను మరోసారి గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని అన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కాసుల వెంకట్, జేవీఎస్ చౌదరి, ఎంపీపీలు బదావత్ శాంతి, భూక్యా సోనా, మడివి సరస్వతి, బరపటి వాసుదేవరావు,ఏఎంసీ చైర్మన్ రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహనమంతరావు, సుజాతనగర్ రైతు సంఘం అధ్యక్షుడు పెద్దమళ్ల నరేందర్, నిమ్మకాయల సాంబశివరావు, కొట్టి వెంకటేశ్వర్లు, తులసిరెడ్డి, సత్యనారాయణ, బత్తుల రమేష్, లగడపాటి రమేష్, 50 మంది సర్పంచ్‌లు, 40 మంది ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అత్యంత ఉత్సాహంతో సద్దుల బతుకమ్మ సంబరాలు





మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 22 : మణుగూరు మండలంలో సద్దుల బతుకమ్మ సంబురాలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో... శ్రీగౌరి నీ పూజ ఉయ్యాలో... చేయబోతినమ్మ ఉయ్యాలో... కపాడు మమ్మేలు ఉయ్యాలో... శంకరా పార్వతి ఉయ్యాలో... శాంభవి రాణివే ఉయ్యాలో... తల్లి నిన్నే పుదు ఉయ్యాలో... ధ్యానించేదమ్మ ఉయ్యాలో... బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు సద్దుల బతుకమ్మ సంబురాలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. పక్కనే ఉన్న చెరువులు, కుంటల్లో బతుకమ్మల నిమజ్జనం నిర్వహించారు. మణుగూరు మండలంలోని పీవీ కాలనీ, సమితి సింగారం, పగిడేరు, రామానుజవరంతోపాటు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల్లో మహిళలు అందమైన బతుకమ్మలతో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను ఎత్తుకొని వచ్చి ఆయా ప్రాంతాల్లో ఒక్క చోట పెట్టి మహిళలు ఆడిపాడారు. ఆప్యాయత, అనురాగాల నడుమ బతుకమ్మలను చెరువు, కుంటలు, వాగుల్లో వదిలి పెట్టారు. అనంతరం ఒకరికొకరు తులసి ఆకులు, వక్కలు, సత్తుపిండి, బెల్లంతో కలిపిన మొక్కజొన్న పిండి ఇచ్చిపుచ్చుకున్నారు.

## విజయలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మవారు

### -అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించిన మహిళా భక్తులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవ ప్రయుక్త విజయదశమి శ్రీరామాయణ పారాయణ మహోత్సవాలు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో అంగ ంగ వై భ వంగా జరుగుతున్నాయి. ఈ శరన్నవరాత్రి మహోత్సవాల్లో దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ సన్నిధిలో అమ్మవారు అష్టలక్ష్మి అవతారాలలో భక్తులకు దర్శనమిస్తారు. కాగా ఆదివారం ఎనిమిదవరోజు అమ్మవారు విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ నేపథ్యంలో అర్చకస్వాములు ఆదివారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు శ్రీలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో అభిషేకం, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు దేవస్థాన ఆవరణంలోని చిత్రకూటమండపంలో సామూహిక శ్రీరామాయణ పారాయణము, మధ్యాహ్నం 3.30 గంటల నుండి 5 గంటల వరకు శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, సాయంత్రం 5.30 గంటల నుండి 7 గంటల వరకు విశేష దర్బారు సేవ, నివేదన మహామంత్రపుష్పము ప్రసాద గోష్టి, 7 గంటల నుండి 8.30 గంటల వరకు చిత్రకూట మండపంలో శ్రీరామయాణ ప్రవచనము నిర్వహించారు. రాత్రి 7.30 గంటల నుండి 8.30 గంటల వరకు శ్రీ స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.



## కాంగ్రెస్ పార్టీ నుండి 70 కుటుంబాలకు బీఆర్ఎస్‌లో చేరిక

### -తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండలంలోని తాళ్ళగొమ్మూరు గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 70 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపిన బిఆర్ఎస్‌కు ప్రజలు మరోసారి పట్టం కట్టాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. పేదల పక్షపాతి బిఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై గ్రామాలలో విస్తృతంగా చర్చ జరగాలని ఆయన అన్నారు. గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాలలోని ప్రతి గడపకు వివరించడం కార్యకర్తల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పార్టీకి కార్యకర్తల ప్రధానమని, సైనికుల పనిచేసి బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ప్రగతి పథంలో తీసుకెళ్లానని ఆయన అన్నారు. ఎన్నికలలో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి వలసలు జోరుగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు.

# దళిత నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి



### -మణుగూరు ఓసీ దళిత భూ నిర్వాసితులు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 22 : మణుగూరు ఓసీ వలన భూములు, ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులుగా మారిన దళిత నిర్వాసితులకు సింగరేణి సంస్థ శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని మల్లేపల్లి, ఎగ్గడిగూడెం, పద్మగూడెం దళిత భూ నిర్వాసితులు కోరారు. ఆదివారం ప్రత్యేకంగా జయశంకర్‌నగర్, కొత్తమల్లేపల్లి, కేసీఆర్‌నగర్, కట్టుమల్లారం, అయోధ్యనగర్ గ్రామాల్లో నివాసం ఉండే నిర్వాసితులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ భూ సేకరణ చట్టం 2013 ప్రకారం పెరిగిన పరిహారం అందజేయాలన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం 2014-15లో మా భూములు, ఇళ్లు తీసుకుందని ఇప్పటి వరకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. కొత్తగా నిర్వాసితులు ఏర్పాటు చేసుకున్న గ్రామాల్లో సీఎస్ఆర్ నిధుల అభివృద్ధి లేదని, హెల్త్ క్యాంపులు నిర్వహించడం లేదని, కలుషిత నీరు త్రాగి అనారోగ్యం పాలవుతున్నామని అన్నారు. కనీసం మౌళిక సదుపాయాలైన మంచినీరు, విద్యుత్ దీపాలు, రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. మణుగూరు ఏరియా నుండి బీటీపీఎస్‌కు వెళ్తున్న బొగ్గ లారీల ద్వారా విపరీతమైన దుమ్ము, దూళి పడి ఇబ్బంది పడుతున్నామని ఓసీ బ్లాస్టింగ్ ద్వారా ఇళ్లకు బీటలు వస్తున్నాయని, పలు మార్లు సింగరేణి అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎస్ఆర్ నిధులు గ్రామాల్లో కేటాయించి అభివృద్ధి చేయాలని, భూములు కోల్పోయిన వారికి ల్యాండ్ లూజర్ సర్టిఫికేట్లు అందజేయాలని కోరారు. కొత్తగా దళిత భూ నిర్వాసితుల కమిటీ ఏర్పాటు చేసుకున్నట్లు తమ సమస్యలు పరిష్కరించకుంటే కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయనున్నట్లు తెలిపారు.

## బాలరాముని దర్శించి తరించిన భక్తజనం

### -భక్తుల దర్శన అనంతరం అయోధ్యకు బయలుదేరిన బాలరాముడు

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త:



అయోధ్యలో నిర్మితమవున్న రామ మందిరం ఆవరణంలో సరయు నది తీరం వద్ద నిర్మించనున్న ఉపాలయాలలో ప్రతిష్ట చేయనున్న బాలరాముని ప్రతిమ ఆదివారం భద్రాచలం శ్రీనృసింహా సేవా వాహిని సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక రథంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆలుగడ్డకు చెందిన దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు భార్గవ్ పిక్చర్స్ వారు తయారుచేసిన బాలరాముడి విగ్రహం అయోధ్యలోని సరయు నది తీరంలో ఒక ప్రాంతంలో ప్రతిష్ట కానున్నది. అయోధ్య బాలరాముడి విగ్రహాన్ని దర్శించుకునేందుకు నృసింహా సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ..అయోధ్య ఆథారిటీ వారు నిర్ణయించిన సరయు నది తీరంలో ఒక ప్రాంతంలో ప్రతిష్ట కానున్న బాలరాముణ్ణి దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాద్రి దివ్య క్షేత్రానికి వచ్చి భక్తులకు దర్శనభాగ్యాన్ని కల్పించాలని ఆ అదృష్టం ప్రతి ఒక్క రామభక్తునికి దక్కాలని అన్నారు. భద్రాద్రి దివ్య క్షేత్రానికి తీసుకువచ్చినట్లు తెలియజేశారు. ఆళ్ళగడ్డ నుండి బయలు దేరి గుంటూరు, రామనామక్షేత్రం, అంగళకుదురు, వాసదాసస్వామి ఆశ్రమం మీదుగా శ్రీసీతారామచంద్రస్వామి వారి దివ్యక్షేత్రమైన భద్రాచలం చేరుకున్న స్వామి వారు ఇక్కడ భక్తుల దర్శనానంతరం హైద్రాబాద్ మీదుగా అయోధ్య చేరుకున్నట్లు కృష్ణచైతన్య తెలియజేశారు. ఈ బాల రాముని రథయాత్రలో భక్తుల, ప్రముఖులు, రామభక్తులు, ప్రతి ఒక్క హైందవ ధర్మ సంఘ సభ్యులు స్వామివారికి అంగరంగ వైభవంగా స్వాగతం పలికి దర్శించుకున్నారు.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర



మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణ అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# రౌడియిజం, గుండాయిజంను పెంచి పోషించింది నువ్వు కాదా?

**- మీరు చేసిన రాజకీయ హత్యలు అన్నీ ఇన్ని కావు**
**-మంత్రి పదవులు ఇచ్చిన అందరిని మోసం చేశావు**
**-ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచింది నువ్వు కాదా**
**-తుమ్మలను ఉద్దేశించి మంత్రి పువ్వాడ ఘాటు వ్యాఖ్యలు**





ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం నగరంలోని టీఎన్‌జీఓస్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన బీఆర్ఎస్‌కేవీ టీఏటీయు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. గడిచిన 9 ఏళ్లలో ఖమ్మం నగర ప్రజలు చాలా ప్రశాంతంగా, సంతోషంగా ఉన్నారని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేగా, మంత్రి ఉన్న సమయంలో ఆయన చేసిన రాజకీయ హత్యలు అన్ని ఇన్ని కావన్నారు. మి వల్ల కష్టం అనుభవించిన వారి ఆత్మ ఘోషిస్తునే ఉన్నాయన్నారు. నువ్వు మంత్రిగా ఉన్న సమయంలో మీ వల్ల ఎంత మంది రాజకీయ సమాది అయ్యారో మీకు తెలవదా అని ప్రశ్నించారు. నందమూరి తారక రామారావు ఇచ్చిన పదవులు అనుభవించి ఆయనను మోసం చేసి చంద్రబాబు దగ్గరికి వెళ్లావు, చంద్రబాబు దగ్గర మంత్రి పదవి పొంది ఆయనను మోసం చేసీ, కేసీఆర్ గారి దగ్గరికి చేరవు, ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరావు ఏది నీ నిజాయితీ, ఏది నీ నిబద్ధతత, ఏది నీ నికార్సుతనం అని ధ్వజమెత్తారు. ఇక్కడ రౌడీయిజం, రౌడీ షీటర్‌లను కాపాడి వాళ్ళను ప్రోత్సహించింది నువ్వు కాదా అన్ని ప్రశ్నించారు. అసలు ఖమ్మం నగరం గతంలో ఇంత దుర్భర పరిస్థితులు తీసుకొచ్చింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. కేవలం ప్రజలను నీ అవసరం కోసం వాడుకున్నరే తప్ప అభివృద్ధి అనే పదానికి ఖమ్మంను ఆమడ దూరంలో ఉంచారన్నారు. ఎవరేం చేశారో ప్రజలకు అన్ని తెలుసు అని, ఎవరు ఖమ్మంను అభివృద్ధి చేశారో త్వరాలో జరిగే ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు.






## అన్న దానం మహాదానం

ఖమ్మం విద్యా విభాగం,అక్టోబర్ 22, ప్రభాతవార్త ః

28వ డివిజన్ ప్రకాష్ నగర్‌లో ఆదివారం బాలు చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాభవాని నవరాత్రుల ఉత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.... అన్ని దానాఒల్ల కల్లా అన్నదానం అని, అటువంటి అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గజ్జెల వెంకన్న, మాజీ కార్పొరేటర్ కొప్పెర నర్సింహారావు, గుడిపాటి ముత్యాలు, చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు, సీహెచ్ అలేఖ్య, రామ లక్ష్మమ్మ, సతా, ధనలక్ష్మి, కాశమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



దసరా పండుగను పరస్కరించుకొని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండగను విజయదశమి పేరుతో దేశ వ్యాప్తంగా జరుపుకుంటారని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని మూడవసారి కూడా అందించే విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు. నిత్య విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై వుండాలని, ప్రజలందరికీ సుఖ సంతోషాలను ప్రసాదించాలని మంత్రి పువ్వాడ దుర్గామాతను ప్రార్థించారు.

## ఢిల్లీ నుంచి జావిద్, రాయలకు పిలుపు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



టీపీసీసీ సభ్యులు, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ మరయు పాలేరు టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావుకు ఏఐసీసీ పెద్దలనుంచి పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీ వెళ్లారు. జావేద్ ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, సేవాదళ్ వివిధ విభాగాలలో చేరుకుగా పాల్గొని, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలలోని కొన్ని జిల్లాలకు ఇంఛార్జిగా వ్యవహరించిన అనుభవంతో గత 9సంవత్సరాలుగా ఖమ్మం నియోజకవర్గంలో పిసిసి, ఏఐసీసీ ఇచ్చు కార్యక్రమాలు కాక అనేక ప్రజాపోరాటాలు చేశారు. అలాగే రాయ నాగేశ్వరరావు గత తొమ్మిది సంవత్సరాలుగా పాలేరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేశారు. ఎన్నికల వేళ రాయల నాగేశ్వరరావు, మహ్మద్ జావిద్ లకు ఢిల్లీ పెద్దల నుంచి పిలుపు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కరోనా సమయంలో కాంగ్రెస్ వాళ్ళు ఒక్కరు కూడా బయటకు కూడా రాలే



**- తుమ్మల నాగేశ్వరరావు మంత్రి ఉన్న సమయంలో ఏమి వెలగ పెట్టారు ..?**
**-మూడవ సారి పువ్వాడ గెలిచి హ్యాట్రిక్ కొట్టడం ఖాయం**
**-పాత్రికేయుల సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్‌లు**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
సూర్యతేజ రెసిడెన్సిలో ఆదివారం బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్‌లు కొత్తపల్లి నీరజ, బత్తుల మురళీ, చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, సరిపుడి సతీష్, నాగుల్ మీరా, తాళ్లూరి జీవన్, అంజిరెడ్డి, మేకల సుగుణరావు, వల్లభనేని రామారావు, బిక్కసాని జస్వంత్, తొట్టి కోమరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టీసీ వెంకటేశ్వర్లు ఇంటి గృహ ప్రవేశానికి వచ్చిన తుమ్మల నాగేశ్వరరావుకు నమస్కారం చేస్తే ప్రతి నమస్కారం చేశారని, దానిని తప్పుగా చిత్రీకరించడం సిగ్గు చేటాని అన్నారు. కరోనా సమయంలో కాంగ్రెస్ వాళ్ళు ఒక్కరు కూడా బయటకు కూడా రాలేదని, ఏంపోయారు మీరంతా, ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. తుమ్మల నాగేశ్వరరావు మంత్రి ఉన్న సమయంలో ఏమి వెలగ పెట్టారని, అసలు కటింకేట కలినిపించలేదని, ప్రాణ భయంతో ఏక్కడ నక్కి ఉన్నారు మీరు అని అన్నారు. మంత్రి పువ్వాడ ఇంతలా అభివృద్ధి చేసిన వ్యక్తిని మానసికంగా కుంగతీసే ప్రయత్నం చేస్తున్నారని, ఓట్లు వేయాల్సింది ప్రజలు అని, ప్రజలకు అన్ని తెలుసని అన్నారు. మొహమాటానికి ఇంటికి ఆహ్వానించిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. పాలేరు ప్రజల కాళ్ళు కడగాలి, కడగాలి అన్న తుమ్మలకు వాళ్ళ పార్టీ పాలేరులో స్థానం కల్పించలేదని, ఇది మరీ విడ్డూరంగా ఉందని, మీ మాటకు మీ పార్టీలోనే గౌరవం లేదు, మీ మీద ప్రజలకు ఇంకా నమ్మకం ఎలా వస్తుందని ఎద్దేవా చేశారు. పువ్వాడ అజయ్‌కు ఖమ్మం ప్రజలు బ్రహ్మరథం పట్టి మూడోవసారి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తారని, జరిగేది ఇదేనని, రాసి పెట్టుకొండని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ఉన్నామని, అనేక కార్యక్రమాలకు వెళ్లాం అంత మాత్రానా మీకు తోచిన విధంగా సోషల్ మీడియాలో ప్రచారాన్ని వ్యాప్తి చేయడం హేయమైన క్రియ అని అన్నారు. దీని బట్టి చూస్తుంటే ఇప్పటి వరకు మీ చెంతన చేరిన వారేవరు వాళ్ళ శ్వతహాగా రాలేదని, మీరే బలవంతంగా కండువాలు కప్పి తీసుకున్నారని అర్ధం అవుతుందన్నారు. గతంలో మంత్రిగా పని చేసిన మీరు, రాజకీయ అపార అనుభవం ఉన్న మీరు కూడా ఇల్లా చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఇప్పటికైనా ఇలాంటి నిర్బంద చేరికల ఎపిసోడ్‌ను ఆపితే మంచిదని, ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని అన్నారు.

## సద్దుల బతుకమ్మరోజు చండీ హోమం

**-భారీగా పాల్గొన్న భక్తజనం**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం చండీహోమం నిర్వహించారు. ముస్తఫానగర్ నిమ్మతోట ఏరియాలో ఏర్పాటుచేసిన ప్రత్యేక మండపంలో పండితులు త్రినాథ్ దంపతులచే చండీహోమం చేయించారు. ప్రతి కుటుంబంలో ఆయురారోగ్య, సకల సుభాలు విరజిల్లాలని అమ్మదీవెనలు మెండుగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడిచిన 8రోజులు అమ్మవారికి ఘనమైన అలంకరణ, మహాఅన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. సద్దుల బతుకమ్మరోజు ఉదయం చండీహోమం సాయంత్రం రకరకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చుకుని మండపంలో బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో తండ విజయ్‌కుమార్, శకుంతల పద్మ, సాంబశివరెడ్డి, సుజాత, రాహుల్, లావణ్య, చంద్రశేఖర్, మాధవి, భాగ్యలక్ష్మి, జయంతి, దుర్గ, రమాదేవి, పద్మ, మాధవి, వైష్ణవి, అనసూయ, జ్యోతి, జయ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.






## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

అశ్వాపురం,అక్టోబర్22,ప్రభాతవార్త.



మండలంలోని 24గ్రామపంచాయతీలలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి.గత శనివారం ఎంగిలిపూవు బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు ఆదివారం సద్దుల బతుకమ్మతో ముగిశాయి. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలనుండి బతుకమ్మలను మేళతాళాలు, డప్పు వాయిద్యాలు,డీజేల నడుమ ఊరి చివరవున్న ఖాళీప్రదేశాలకు చేర్చి ముందుగా పూజారిచే మహిళలు గౌరీ పూజ నిర్వహించారు. అనంతరం బతుకమ్మ పాటలతో చిన్నాపెద్ద తేడాలేకుండా మహిళలంతా కలసి ఉత్సాహంగా కోలాటాలు వేస్తూ ఆట పాటలతో అలరించారు. సర్పంచుల ఆధ్వర్యంలో బతుకమ్మ వేదికలవద్ద విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు.గోదావరి సమీపప్రాంతాలలోని మహిళలు గోదావరిలో, చెరువు అందుబాటులోవున్న మహిళలు చెరువులో, మొండికుంట మల్లెలమడుగు మహిళలు పారే నీటిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## కళ్యాణపురంలో 100 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

-కాంగ్రెస్ 6గ్యారంటీలకు

ఆకర్షితులై బీఆర్ఎస్‌ను వీడిన గ్రామస్తులు

అశ్వాపురం,అక్టోబర్22,ప్రభాతవార్త.

మండలపరిధిలోని కళ్యాణపురం పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారంటీలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీకి చెందిన వెన్న సంగీతరావు, సకినాల భాస్కర్,మేకల నల్లోని ఆధ్వర్యంలోని 100కుటుంబాలు ఆదివారం పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాయి.ఈ సందర్భంగా వారికి పాయం కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య,మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కె ఖదీర్,మొండికుంట,మల్లెలమడుగు ఎంపీటీసీలు కమటం నరేష్,బేతం రామకృష్ణ,బట్టీలగుంపు రామచంద్రాపురం సర్పంచులు బట్టా సత్యనారాయణ,కాకా అశోక్,వార్డుసభ్యురాలు వెన్న వెంకటనరసమ్మ,నాయకులు గాదె కేశవరెడ్డి,ఒరుగంటి రమేష్‌బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,బూరెడ్డి వెంకటరెడ్డి,గాదె వెంకటరెడ్డి,బొల్లినేని సురేష్,భూక్యా రవి,చల్లా రాణి,మేకల సంతోష్ రావు,తడికెల మోహన్‌రావు,చల్లా జయరాం,మేకల కమలారావు,చల్లా దయాబిక్షం తదితరులు పాల్గొన్నారు.



# పేదల పార్టీ హస్తం పార్టీ

-హస్తం గూటికి 70 కుటుంబాలు

-మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ

నాయకులు పాయం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 22 : మణుగూరు మున్సిపాలిటీలోని అన్నారంలోని బెస్తగూడెం, ఎస్సీ కాలనీలోని వివిధ పార్టీలకు చెందిన 70 కుటుంబాల వారు ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో హస్తం గూటికి చేరారు. ఆయన అందరికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు మున్సిపాలిటీలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ రైతు, హైదరాబాద్ యూత్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్స్‌తోపాటు 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు వీటికి ఆకర్షితులై ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. నిరుపేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రతి పేదవారికి 6 గ్యారంటీ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ కేవీ రావు, గుండగాని నాగేశ్వరరావు, పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, వీరంకి వెంకట్రావ్‌గౌడ్, సామా శ్రీనివాస రెడ్డి, టీవీ నంబ్బారెడ్డి, యాటి రెడ్డి, పాతూరి వెంకన్న, దొడ్డవనేని మధు, జగన్, పాల్వంచ రాములు, మైబూబ్ పాషా, కుర్రి చలపతి, వరలక్ష్మీ, సాంబశివరావు, రాంమూర్తి, అబ్దుల్లా, రాజేంద్రప్రసాద్, మాటూరి నర్సింహారావు, చింతల కృష్ణ, మాదాడి రాజేష్, కటుకూరి శ్రీనివాస్, కుమార్, శ్రీను, తమ్మిశెట్టి సాంబ, అశోక్, రవి, ప్రసాద్, నాగేంద్రబాబు, మహేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

అశ్వాపురం,అక్టోబర్22,ప్రభాతవార్త.



అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2000-2001బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన పూర్వవిద్యార్థులు అనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలబొకేలతో సాదరంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు. అంతా కలసి ఆటపాటలతో ఉల్లాసంగా,ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారం

చింతకాని, అక్టోబర్ 22, ప్రభాత వార్త



మండల పరిధిలోని నేరడ గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ కమిటీ నాయకులు కోట నాగేశ్వరరావు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎల్‌పి నాయకుడు మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం, జిల్లా కాంగ్రెస్ కమిటీ, మండల కమిటీల సూచన మేరకు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను గ్రామంలో గడప గడపకు వివరించినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి వివరించామన్నారు. రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువత కోసం యువ వికాసం, చేయూత వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌కు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.



## కొమురం భీం వర్ధంతిని జయప్రదం చేయాలి

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త అక్టోబర్22

ఈనెల 29న జరిగే కొమురం భీం 83వ వర్ధంతిని సభను జయప్రదం చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలోని శ్రామిక భవనంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఈనెల 29న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొమురం భీం వర్ధంతి సందర్భంగా ఆదివాసి కవులు, కళాకారులు, మేధావులు, యువజనులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు అసోదుల కుమార్, కావుల విజయ్, కోరం రమేష్ పాల్గొన్నారు.

## భూపాలపల్లి బీజేపీ అభ్యర్థిగా కీర్తిరెడ్డి

మొదటి జాబితాలో కీర్తిరెడ్డికి అవకాశం

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త అక్టోబర్22

భారతీయ జనతా పార్టీ ఆదివారం విడుదల చేసిన అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో భూపాలపల్లి నియోజక వర్గం నుండి చందుపట్ల కీర్తిరెడ్డికి సీటు కేటాయించారు. బీజేపీ అధిష్ఠానం అభ్యర్థుల ఎంపిక విషయంలో జాప్యం చేసినప్పటికి తొలి జాబితాను ఆదివారం 52 మందితో విడుదల చేసింది. అందులో భూపాలపల్లి నియోజక వర్గం నుండి పోటీ చేసేందుకు కీర్తిరెడ్డికి అవకాశం కల్పించారు. ఇప్పటికే బీజేపీ భరోసా యాత్ర పేరుతో మూడు రోజుల నుండి నియోజక వర్గంలోని చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ, శాయంపేట, గణపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. అధిష్ఠానం తొలి జాబితాలో కీర్తిరెడ్డి పేరును భూపాలపల్లి నియోజక వర్గంకు ప్రతిపాదించటం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలకు చెందిన నాయకులు హర్షం వక్తం చేస్తున్నారు.

## పట్టణంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త అక్టోబర్22



రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులు ఆదివారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని కేటికే 5వ గని ఆర్చి నుండి బాంబులగడ్డ వరకు సాయుధ బలగాలు, సివిల్ పోలీసులు భూపాలపల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్, కవాతు చేపట్టారు. ఈ సందరర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పాత నేరస్తులను ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.

# నేడు గార్లలో జాతీయజెండా ఆవిష్కరణ

**- దేశంలో ఎక్కడాలేని విధంగా దసరా రోజు జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీ**

**-జాతీయభావాన్ని, జాతిమత సమైక్యాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటు సర్పంచ్ చేతుల మీదుగా త్రివర్ణపతాకావిష్కరణ**

*గార్ల, అక్టోబర్22 ప్రభాతవార్త:*

జాతీయ భావాన్ని, జాతిమత సమైక్యాన్ని దేశభక్తిని మననం చేసుకుంటు అందుకు చిహ్నంగా నేటి విజయదశమి పర్వదినాన మహబూబాబాద్ జిల్లా గార్లమండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సి లాల్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ప్రతి యేటా గ్రామ పంచాయితీ సర్పంచ్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుంది. ఒక్క యేడాది సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామ పంచాయితీల పాలన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జరపాలని నిర్ణయంతో దసరారోజు ప్రత్యేక అధికారిగా ఎంపిడిఓగా పనిచేసిన ఏలూరి అనురాధ చేతుల మీదుగా ఆవిష్కరణ జరగడం కొత్తదనం సంతరించుకుంది. ప్రతియేటా ఆనవాయితీగా దసరా పర్వ ధినాన త్రివర్ణ పతాకం ఆవిష్కరణ ఆనవాయితీగా వస్తున్న తంతు అందుకుగాను స్థానిక మసీద్ సెంటర్‌లో పాలీష్ బండలతో పరిచిన జెండాగద్దె, జెండాకర్రను గ్రామపంచాయితీ సిబ్బంది సిల్వర్ రంగులు, రంగురంగుల పూలతో అలంకరించి సిద్ధం చేశారు. మన భారతదేశంలో ఎక్కడా లేని విధంగా నిజాం నవాబు కాలం నుంచి వస్తున్న ఈ ఆనవాయితీని నేటికి అమలుచేస్తు నాడు నవాబు కాలంలో నవాబు ఏవిధంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాడో అదేరీతిలో ఇప్పటికి గార్లలో నిర్వహిస్తున్నారు. దసరారోజు మూడురంగుల జె ండాను ఆవిష్కరించడానికి గల కారణాలు చరిత్ర వివరాల్లోకి వెళ్ళితే..... నిజాం కాలంలో శాంతిభద్రతల నిర్వహణకు ఇప్పుడున్న స్థానిక మసీద్ ప్రక్కన పోలీస్‌ఠాణాను ఏర్పాటు చేశారు. అప్పటికే ఠాణా వెనుక మైసమ్మ ప్రతిష్ఠజరిగి ఉండేను. ప్రతియేటా విజయదశమి రోజు పోలీస్ ఠాణాలో ఆయుధపూజలు ముగిసిన అనంతరం ఠాణావెనుక భాగాన ప్రతిష్ఠ జరిగిన మైసమ్మ వద్ద మేకపోతును బలిఇచ్చి ముస్లీం



సాంప్రదాయ ప్రకారం మసీదు ఎదురుగా ఏర్పాటుచేసిన గద్దెపై పచ్చజె ండాను నవాబు ఎగురవేసేవారు. అనంతరం సమీప తూర్పున గల తూర్పు ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన జమ్మిపూజకు వెళ్ళేవారు. అలా నవాబు కాలంలో జరిగే తంతు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ప్రజాపాలన ఏర్పడటం ఎన్నికలకు ప్రజలు సమాయత్తం కావడం నిజాం నవాబు కాలంనుంచి ఉన్న గార్ల పట్టణం మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా 1952 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టి పేరు మినహా మాటేటి కిషన్‌రావు ఎన్నికకావడం జరిగింది. నాడు కాంగ్రేస్ పార్టి అభ్యర్థులు నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. గార్లమసీదు సెంటర్‌లో జెండాగద్దె వద్ద పతాకాన్ని ఎగురవేసే విషయంలో కాంగ్రేస్, కమ్యూనిస్టుపార్టీల మధ్య ఘర్షణలు జరిగాయి. ఇలాఅయితే ఎలా అని నాటి మున్సిపాలిటీ సభ్యులు సమావేశం జరిగి ఏపార్టిజెండా ఎగురవేసిన ఇబ్బందులు తలెత్తుతాయని ఒక నిర్ణయానికి వచ్చి ఆనవాయితీగా జెండా ఆవిష్కరణను వదిలివేయడం సరియైనది కాదు కావున అందరికి ఆమోద యోగ్యంగా మూడు రంగుల మనజాతీయ జెండాను దేశ భక్తికి చిహ్నంగా చైర్మన్ ఎగురవేయాలని నిర్ణయం చేసుకొని తీర్మాణం చేశారు. దీంతో 1958వ సంవత్సరంలో మొదటిసారిగా చైర్మన్ కిషన్‌రావు దసరా పండుగన త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. అప్పటినుండి అదే రీతిలో జరుగుతు మారుతున్న కాలానుగుణంగా వస్తున్న మార్పులతో గార్ల మున్సిపాలిటీ కాస్తా మేజర్ గ్రామపంచాయితీగా రూపుమారడం జరిగింది. అనాటి నవాబుల కాలనుంచి వస్తున్న జెండా ఆవిష్కరణ అనుసరిస్తున్న విధానాలు నేడు పంచాయితీ పాలనలో పంచాయితీపాలకులు అవలంభిస్తు మేజర్ పంచాయితీ ప్రధమపౌరుడు సర్పంచ్ కావున అదే ఆనవాయితీని ఎవరైతే సర్పంచ్‌గా ఎన్నిక కాబడుతారో అతనే జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుంది. 22న సోమవారం జరుపుకోబోయె విజయదశమి రోజు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరుగును. ఈవిధానం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం నుండి సర్పంచ్ బన్సిలాల్ జాతీయ పతాకాన్ని ప్రత్యేక పోలీస్ బందోబస్తు, మేళతాళాలు, దప్పుచప్పుల్లు, డీజే సౌండ్‌సిస్టం మధ్య అన్ని పురవీధుల గుండా ప్రదర్శనలు చేస్తు టపాసు బాంబుల మోతలతో మసీదు సెంటర్ చేరుకుని అచట సిద్ధంచేసిన గద్దెమీద త్రివర్ణపతాకాన్ని ఎగుర వేయనున్నారు. అచ్చటి నుండి తూర్పు అంజనేయస్వామి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాల నడుమ జమ్మిపూజ నిర్వహించి, అచటి నుండి గ్రామశివారులలో పాలపిట్టను దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. దేశంలో ఎక్కడాలేని ఈసందర్భాన్ని ప్రజలు విజయదశమి పర్వదినాన జరుపుకోవడాన్ని గార్లమండల ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్నారు.

# పోయిరావమ్మ బతుకమ్మ...

**-ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

పోయిరావమ్మ బతుకమ్మ పోయిరావమ్మ.. అంటూ జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలనుఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లోమహిళలు పెద్దఎత్తున పాల్గొని బతుకమ్మ పాటలు పాడారు. బతుకమ్మ ప్రకృతి పండుగఅని,సంస్కృతిసాంప్రదా యాలకు బతుకమ్మ ప్రతీక. ప్రేమ, స్నేహం, బంధు త్వం, అప్యాయత,భక్తిభావనలుపండుగలో నిబిడీకృతమై ఉంటాయి. ప్రపంచంలో పూల పండుగ జరుపుకునే ఏకైక రాష్ట్రం తెలంగాణ.తీరోక పూలు బంతి, చామంతి, టేకు, తంగేడు, గునుగు తదితర పూలతో బతుకమ్మలను అందంగా చేర్చారు. మద్యలో గౌరమ్మను ఉంచారు. ఇంటి వద్దనే గౌరీపూజను కుటుంబ సమేతంగా నిర్వహించుకున్నారు.సాయంకాలం వేళ దప్పుచప్పుళ్ల నడుమ పట్టణంలోని ఎన్‌టిఆర్‌స్టేడియం, నిజాంచెరువు, పలు ఆలయాలకు బతుకమ్మలను తీసుకెళ్లారు. బతుకమ్మల చుట్టూచేరి కోలాటాలు ఆడారు. ఆడపడుచులు ఒక్కదగ్గర చేరి తమ కష్టసుఖాలను



ఒకరికొకరు చెప్పుకొని సంతోషపడ్డారు. అనంతరం బతుకమ్మలను తమ సమీపంలోని చెరువులు,కుంటలు, ఆలయాల్లో నిమజ్జనం చేశారు. తమవెంట తెచ్చుకున్న ప్రసాదాలను పంచుకొని ఒకరికిఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. సద్దుల బతుకమ్మ ఉత్సవాలతో మహబూబాబాద్ మొత్తంపండుగ వాతావరణం సంతరించుకుంది.

## మిరపకు గుబ్బ తెగులుతో రైతుగోస

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్22, ప్రభాతవార్త*

ఎంతోకష్టపడి రైతులు మిర్చిపంటను చిన్నపిల్లాలాగా పెంచి కాపుకాసే సమయానికి గుబ్బరోగంతోరైతు గోసపడుతున్నారు. మిర్చిపంట వేస్తే అధిక లాభాలు గడించవచ్చునే ఉద్దేశ్యంతో ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి అప్పులు తెచ్చి మరి పంట సాగుచేస్తే వాటికి వచ్చే రోగాలతో రైతులు దిగాలు చెందు తున్నారు. అనుకున్నస్థాయికి మిరపచేను ఎదగకపోవడంతో ఎం చేయూలో దిక్కుతోచనిపరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాలు రైతులకు మేలు చేసేందుకు ఎటువంటి చర్యలుతీసుకోకపోవడంతో చేసేదేమి లేక రైతులు ఉసురుమం టున్నారు. దసరా పండుగ సందర్భంగా ఆనందోత్స వాల నడు మ గడుపా ల్సిన రైతులు పంటకు సోకిన తెగులుతో అయోమయంలోపడ్డాడు. ఇప్ప టికైనాప్రభుత్వాలు పంటనష్టపరిహారంఇప్పించాలని వేడుకుంటున్నారు.



## భక్తిశ్రద్ధలతో సద్దుల బతుకమ్మ వేడుకలు



*మరిపెడ, అక్టోబర్22, ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతికి దర్పణంగా నిలిచే బతుకమ్మ వేడుకలు ఎంగిలి పూలతో మొదలయి తొమ్మిదిరోజుల పాటు పూజలందుకున్న బతుకమ్మ సద్దుల బతుకమ్మతో ముగిసిపోతుంది. తీరొక్క పూలు,రోజొక్క పేరుతో తొమ్మిదిరోజుల పాటు నిర్వహించుకునే పండుగ ఆదివారంతో ముగిసింది. తీరొక్కపూలు తెచ్చి బతుకమ్మను పేర్చి గౌరీపూజ చేసి బతుకమ్మలతో ఆలయాలకు చేరుకున్నారు.చెరువులు, గ్రామ ప్రధాన కూడళ్లలో ఆటపాటలతో కొలిచారు. మహిళలు తలంటు స్నానాలు ఆచరించిఉపవాస దీక్షలతో అందమైన బతుకమ్మలను పేర్చి కుటుంబ సమేతంగా గౌరీ పూజలు ఆచరించారు.సాయంత్రం ఊరి చివరలో ఉన్న చెరువులు, కుంటలలో దప్పుచప్పుళ్ళతో కోలాటాల మద్య మహిళలు బతుకమ్మలను ఒక్కచోట చేర్చారు. అనంతరం వాటిచుట్టూ తిరుగుతూ ఆటపాటలతో ప్రజలను అలరించారు. ఆతర్వాత నిమజ్జనం చేసి తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాలను ఒకరికి ఒకరు పంచుకొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*కురవి, అక్టోబర్22, ప్రభాతవార్త*



కురవి మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మద్యలో గౌరమ్మను ఉంచి అందంగాతయారు చేశారు. గౌరీపూజ చేసి బతుకమ్మలను మేళతాళాల నడుమ సమీపంలోని చెరువులు, కుంటలవద్దకు తీసుకెళ్లారు. బతుకమ్మల చుట్టూచేరి ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఏర్పాటు చేసిన డిజె చప్పుళ్లమద్య కోలాటాలు వేశారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేసి మహిళలు ఒకరికిఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. తమవెంట తెచ్చిన తీర్థప్రసాదాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నంభాస్కర్, నాగిరెడ్డి, వీరభద్రం, నారాయణ రాజేంద్రకుమార్, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రావు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన సిఐ రంజీత్..

*కమలాపూర్, ప్రభాత వార్త:*

సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకుని కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో గ్రామ చెరువు కట్టమీద మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాన్ని సర్పంచ్ అంకతి సాంబయ్య, ఎంపిటిసి లక్ష్మి రవీందర్ ఆధ వ్ర్యంలో సిఐ రంజీత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులు అందరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా కలిసి మెలసి ఆడుకునే పండుగ బతుకమ్మ అన్నారు. ఒకప్పుడు తెలంగాణకే పరిమితమైన బతుకమ్మ పండుగ నేడు విశ్వవ్యాప్తం కావడం గర్వంగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్లను సీజ్ చేసిన తహాశీల్ధార్..

*వీణవంక, ప్రభాత వార్త:*

ఇసుకను మానేరు వాగు రీచ్ ల నుండి కొండపాక ప్రజల విజ్ఞప్తి మేరకు గ్రీన్ ట్రిబ్యునల్ అమలులో ఉన్నందున ఆదివారం మానేరు వాగు తిప్పర్ల ద్వారా తరలిస్తుండగా గమనించిన గ్రామస్థులు వాటిని అడ్డుకుని తహాశీల్ధార్ కు ఫిర్యాదు చేయగా, సంఘటన స్థలానికి చేరుకుని వాటిని సీజ్ చేసి ఎస్ఐ ఆసిఫ్‌కు అప్పగించినట్లు తెలిపారు.

## కుమ్మరి శాలివాహాన సంఘం మండల అధ్యక్షులుగా కెల్లెటి లచ్చయ్య

*చొప్పదండి ప్రభాతవార్త:*

చొప్పదండి మండల కుమ్మరి శాలివాహన సంఘము మండల అద్యక్షులుగా కెల్లేటి లచ్చయ్య ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి ఆర్నకొండ కరుణాకర్, ఇతర కార్యవర్గ సభ్యులను నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు నార్లపురం చంద్రమౌళి, గొల్లపల్లి లక్ష్మినారాయణ, కోరేపు సత్యనారాయణ, ఇటిక్యాల రాజయ్య, తాళ్లపల్లి కనకయ్య, సిరికొండ రాజు, సిరికొండ బాలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబురాలు - ఆడిపాడిన ఆడపడుచులు



కొత్తగూడెం, అక్టోబర్ 22 - ప్రభాతవార్త: తొమ్మిది రోజులు తీరొక్క పూలతో సంబురంగా జరుపుకన్న బతుకమ్మ పండుగను సద్దుల బతుకమ్మతో వీడ్కోలు పలికారు. తీరొక్క పూలతో బతుకమ్మలను చేసి మహిళలు పెద్ద ఎత్తున ఆటలు ఆడారు.



రోజుకో ప్రసాదంతో బతుకమ్మకు నైవేద్యం సమర్పించి గల్లీ నుంచి పట్నం వరకు వార్డుల్లో బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. చివరి రోజు ఆదివారం అర్ధరాత్రి వరకు వేడుకలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా



అట్టహాసంగా సంబురాలు నిర్వహించుకున్నారు. బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలు అంబరాన్నంటాయి. జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవిపల్లి మొర్రేడువాగు, రామవరం గో ధ ం వ ం వా గ ం , రుద్రంపూర్‌లోని ధన్‌బాద్ చెరువు, సుజాతనగర్, చుంచుపల్లి, పాల్వంచ పరిధిలోని ఉత్సవ కమిటీల నిర్వహణలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు.





## రానున్న ఎన్నికల్లో జన సేన సత్తా చాటుదాం



దమ్మపేట ఏజెన్సీ, అక్టోబర్ 22, ప్రభాతవార్త: అశ్వారావుపేట నియోజకవర్గం నుండి జనసేన, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరు పోటీ చేసినా అశ్వారావుపేట నియోజకవర్గంలో

జన సేన పార్టీ సత్తా చాటుదామని జన సేన మండల అధ్యక్షులు షేక్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. ఆదివారం జన సేనా కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీజేపీ, జన సేన పార్టీ పొత్తు ఖరారైన నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ అభ్యర్థిగా అధిష్టానం ఎవరిని సూచించినా శక్తి వంచన లేకుండా పని చేయాలని జన సేన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 2009లో ప్రజా రాజ్యం పార్టీ తరుపున పోటీ చేసిన తాటి నాగేంద్ర 20 వేల ఓట్లు సాధించడం జరిగిందని, ఈ ఎన్నికలలో కూడా అదే స్పూర్తిని కొనసాగిస్తామని అన్నారు. జన సేన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బీఆర్ఎస్‌లో చేరిన వార్డు ను ఉద్దేశించి మాట్లాడుతూ తను గెలిచిన మొదటిరోజే బీఆర్ఎస్‌పార్టీకి మద్దతు తెలిపారని, అలాంటి వ్యక్తి గురించి మాట్లాడటం అనసవరం అన్నారు. జనసేనలో అటువంటి వ్యక్తులు ఇప్పుడు లేరని, పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంగా చంద్రశేఖర్, గోపిశెట్టి శ్యామ్, రంజిత్, రేళ్ల సతీష్,, లక్ష్మీకాంత్, పాలగడి నాగేంద్ర బాబు, షన్ముకనాయుడు , మోహన్‌సాయి, కౌలూరి వినోద్, కుమార్, పోతురాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



దమ్మపేట ఏజెన్సీ, అక్టోబర్ 22, ప్రభాతవార్త: మండలంలోని గణేష్‌పాడులో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా 8వ రోజు దుర్గాష్టమి రోజు శ్రీ విజయ దుర్గా అమ్మవారు దుర్గా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారు దుర్గముడు అనే రాక్షసుడిని సంహారించి సకల జనులకు దుర్గముడి నుండి విముక్తి కలిగించిన విశిష్టమైన రోజు. ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న వారికి అన్ని శుభములు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు, దిశ కమిటీ సభ్యులు, గారపాటి సూర్యనారాయణ, అనునాథ దంపతులు అర్చకుల వేద మంత్రాల నడుమ చెండి యాగాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యమ్రాన్ని నిర్వహించారు.

## పుష్పాలంకరణ వేడుకలలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

కామేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పండితాపురం శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామానికి చెందిన అంగడాల నర్సింహారావు, నాగమణి దంపతుల కుమార్తెలు తేజశ్రీ, ప్రణన్యల ఓణీల అలంకరణ వేడుకలలో జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్‌లు పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ గొర్రెల సంఘాల అధ్యక్షులు ఉపేందర్, మాజీ సర్పంచ్ లింగయ్య, బూడిదంపాడు గొర్రెల సంఘం అధ్యక్షులు మంద నాగేశ్వరారవు, మంద రామకృష్ణయాదవ్,సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## అభయహస్తం గ్యారెంటీ పథకాలపై ప్రచారం



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామంలో మంగళవారం అభయహస్తం 6 కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బూత్ స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీ ఇచ్చిన వాటిని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చి హస్తం గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, కొప్పుల శ్రీను, సత్యం రామకృష్ణ, ఉప్పల రాజశేఖర్, గడ్డం సత్తిబాబు, పోతురాజు, అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.


## ప్రచార కమిటీ సభ్యురాలిగా వేముల భారతి

అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



అశ్వారావుపేట కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ సభ్యురాలిగా అశ్వారావుపేట1 ఎంపిటిసి వేముల భారతి నియామకం కాబడ్డారు. నియోజకవర్గ వ్యాప్తంగా బూత్ కమిటీలు, వాటి పరిరక్షణ విభాగంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎవరైతే ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక అవుతారో వారితో పాటు ప్రచారంలో పాల్గొనే అవకాశాన్ని మహిళ కాంగ్రెస్ నేతలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు నేతృత్వంలో అప్పగించారు. అదే క్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ బాధ్యతలను వేముల భారతికి అప్పగించడంపై భారతి హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నమ్మి తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని ఆమె అన్నారు.

## శ్రీ దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: స్థానాక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 48వ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. 8వ రోజు ఉత్సవాలలో భాగంగా అమ్మవారు శనివారం భక్తులకు శ్రీ దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురష్కరించుకొని ఆలయంలో అమ్మవారికి కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు, అలంకరణలు, అభిషేకాలు నిర్వహించారు. అదే విధంగా గుర్రాలచెరువు గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ ఆలయం వద్ద, రామాలయం వద్ద, వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవాలయంలో పలు రూపాల్లో అమ్మవార్లు దర్శనమివ్వగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మ ఆట పాటలతో మహిళలు అలరించారు.

## గోవిందాపురంలో ఇంటింటి ప్రచారం



వైరా రూరల్, అక్టోబర్22,(ప్రభాతవార్త):
వైరా మండలం గోవిందాపురంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్‌ను గెలిపించాలని గుజ్జర్లపూడి దేవరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ మదన్‌లాల్ గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నామని అందరిని కలుపుకుపోయే మంచి మనిషి మదన్‌లాల్ అని, బిఆర్ఎస్ పార్టీపై పోటీ చేస్తున్నన మదన్‌లాల్‌ను గెలిపించాలని ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడం మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ రావడం ఖాయమని ఆయన అన్నారు. ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే దసరా పర్వదినం
## విజయానికి సంకేతమే దసరా

వైరా రూరల్, అక్టోబర్22,(ప్రభాతవార్త):
చెడుపై మంచి సాధించిన విజయానికి నిదర్శనం దసరా చేసే పనిలో నిజాయి ఉంటే విజయం తప్పక వరిస్తుంది. ప్రత్యర్థి ఎలాంటి వారైనా లక్ష్యం మరింతటి పెద్దదైనా సాధించాలన్న తపనతో ప్రతీది సాధ్యమే అవుతుంది అనడానికి విజయదశమి పండుగ నిదర్శనం. తెలంగాణ సంస్కృతిక, సంప్రదాయాలకు ప్రతీక విజయదశమి పర్వదినం. అక్టోబర్15 నుండి ప్రారంభించిన దేవి శరన్నవరాత్రి ఎట్టకేలకు ముగిశాయి. విజయదశమి పండుగను ప్రతిఏటా తెలుగు ప్రజలు ఆరాధ్య దైవంతో, ప్రతీకగా మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు దుష్టశక్తులపై దైవ శక్తులు విజయానికి దసరా పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ఇంటిల్లిపాది కుటుంబమంతా ఆనంద ఉత్సవాల మధ్యజరుపుకుఉంటున్నారు. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపుతూ సుఖశాంతులు సిరిసంపదలతో విజయాలు కలుగజేసూనత దీవించే దుర్గామాతను దసరా పండుగ భావిస్తున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి దుర్గమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఇంటా అష్టైశ్వార్యాలు సుఖసంతోషాలు వెల్లివిరుసూనత విజయదశమి రోజున కుటుంబాల్లో పెద్ద పండుగగా భావిస్తున్నారు. ప్రతిరూపంగా నిలిచే ఈ పండుగను కన్నులవిందుగా కమనీయంగా ఆనంద ఉత్సవాల మధ్య దేవి నవరాత్రి ఉత్సవాలు రోజువారి కార్యక్రమాలు వివిధ రూపాల్లో పూజించి పూజలందుకున్నారు. దసరా రోజున పాలపిట్టను దర్శించుకొని పవిత్రమైన జమ్మి చెట్టుకు పూజలు చేసానతరు. జమ్మి ఆకును బంగారంలా భావించి గోత్రనామాలతో చెట్టు చుట్టూ తిరుగుతూ గొప్ప సాంప్రదాయాలను సంస్కృతిని ప్రతిబింబిస్తూ పెద్దల ఆశీర్వాదాలు పొందుతారు. ఇంటిల్లిపాది సంబరాలు జరుపుకునే దసరా పండుగ రోజున ఎలాంటి పండుగ కార్యక్రమం ప్రారంభించిన విజయం సాధిస్తామని గొప్ప నమ్మకం ఉంటుంది. సుఖసంతోషాలతో సంబరంగా శక్తిని ఆరోగ్యాన్ని ఆయుష్‌ను భగవంతుడు కలుగజేస్తూ సత్యం, ధర్మం, సహనం తోడుగా మనిషిలోని లోపలి చెడు గుణాన్ని బయట సవాళ్ళను అదిగమించవచ్చని దసరా పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

## వైరా రిజర్వాయర్ ఆయకట్టు పంట కాల్వలకు సాగునీరు వెంటనే విడుదల చేయాలి

వైరా రూరల్, అక్టోబర్22,(ప్రభాతవార్త):
వైరా రిజర్వాయర్ ఆయకట్టు పంట కాల్వలకు సాగునీరు వెంటనే విడుదల చేయాలని ఆయకట్టు రైతులు శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వరనయంలో ఇరిగేషన్ డిఈ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి పంట మూడు దశల్లో పొట్ట దశ, ఇన దశ, గింజ పోసుకునే దశలో ఉందని ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో సాగునీరు సకాలంలో అందించాలని లేకపోతే వేలాది ఎకరాల విస్తీర్ణంలో వరి పంట నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. డిఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇరిగేషన్ సిబ్బంది కృషితో ఆయకట్టు పరిధిలో పంటలు రక్షించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. రైతులు కూడా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్యా వీరభద్రం, మాజీ ఎంపిపి బొంతు సమత, మల్లెంపాటి రామారావు, కిలారు శ్రీనివారావు, తోట నాగేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, బాణాల కృష్ణమాచారి, తూము సుధాకర్, బాజోజు రమణ, పల్లెబోయిన కృష్ణ, కామినేని రవి, షేక్ మజీద్, యనమద్ది రామకృష్ణ, నూకల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## దుర్గామాతగా దర్శనమిచ్చిన అమ్మవారు



కారేపల్లి, అక్టోబర్ 22, (ప్రభాతవార్త):
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కారేపల్లి మండల కేంద్రమైన స్టేషన్ రోడ్‌లోని శివాలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో భక్తులకు అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. చిన్ని శ్రీనివాసరావు, లక్ష్మీ కుమారి, ఒరుగంటి వెంకటేష్, కృష్ణవేణి దంపతులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. మండల టీఆర్ఎస్ నాయకులు తోటకూరి పిచ్చయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శివాలయం భక్తమండలి ఆధ్వర్యంలో నిత్యం అల్పాహార ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం భక్తులు తోటకూరి పిచ్చయ్య, సత్యవతి దంపతులు అల్పాహార ప్రసాదాన్ని వితరణగా అందజేశారు.

## వాడవాడల బతుకమ్మ సంబురాలు
## భారీ ఊరేగింపులతో వేడుకలు



కారేపల్లి,అక్టోబర్ 22, (ప్రభాతవార్త):
బతుకమ్మ సంబురాలు ముగింపు వేడుకలలో భాగంగా ఆదివారం సింగరేణి మండలంలో వాడవాడలా పూలపండుగ సంబురాలు జరుగుతున్నాయి. మండల కేంద్రమైన కారేపల్లి లో మహిళలు సినిమా



హాల్ సెంటర్ వద్ద డీజే పాటలతో బతుకమ్మ సంబురాలను వైభవంగా నిర్వహించారు. సింగరేణి మండలం తొడిదలగూడెం, మాదారం గ్రామాల్లో జరిగని బతుకమ్మ వేడుకలలో టీఆర్ఎస్ అబ్యర్థి మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మతో పండుగ ముగియనుంది. 9వ రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించే మహిళలు 9దొంతరలుగా బతుకమ్మను పేర్చి, అంతా ఒకచోట చేరి ఆడిపాడి బతుకమ్మలను గంగమ్మలో గ్రామాల సమీపంలో గల చెరువుల, కుంటలలో నిమజ్జనం చేశారు. కులాలకు అతీతంగా పేద, ధనిక తారతమ్యం లేకుండా చిన్న, పెద్ద అందరూ కలిసి ఘనంగా జరుపుకునే పండుగ ఈ బతుకమ్మ పండుగ. నేడు సద్దుల బతుకమ్మ నాడు తంగేడు, గునుగు, కట్ల, చేమంతి, బంతి, మల్లెమొగిలి, సంపెంగ, కలువ, తామర వంటి పూలతో బంగారు బతుకమ్మను పేర్చి సాంప్రదాయబద్దంగా గౌరమ్మను పూజిస్తారు. తంగేడు, గును, కట్ల, బంతి, చామంతి, సీతజడలు వంటి పూలతో రోడ్డు పూలవనంలా మారాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన సంబురాలు సద్దుల బతుకమ్మతో ముగిశాయి.

## దుష్టశిక్షణ శిష్ట రక్షణ కోసం శ్రీమహిషాసురవర్దిని

వైరా రూరల్,, అక్టోబర్22,(ప్రభాతవార్త):
వైరా షిరిడి సాయి మందిరం, కోదండ రామాలయంలో ఆశ్వీయుజ శుద్ద అష్టమి నవమి రోజున ఆదివారం శ్రీమహిషాసురమరినదని దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారు అత్యుగ్ర రూపం మహిషాసురమర్దిని అవతారం ధరించిందని, శ్రీకోదండ రామాలయం పురోహితులు రంగుబట్ల ప్రసాద్‌శర్మ,తాటికొండ ఆదిత్య అనంతరామశర్మ భక్తులకు తెలిపారు. దసరా నవరాత్రి ఉతనసవాల్లో భాగంగా దేవాలయంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ వారి రూపంలో ఉన్న మహిషాసురమర్దిని అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలతో కొలిచారు. ధర్మ విజయానికి గుర్తుగా భక్తులు దసరా పండుగను జరుపుకుంటారని సింహ వాహనం అధిష్టించి ఆయుధాలు ధరించిన అమ్మవారు మహాశక్తి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.




## సేవా భావాన్ని అలవర్చుకుంటే మనశాంతి



కారేపల్లి, అక్టోబర్ 22, (ప్రభాతవార్త):
సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకుంటే ఇతరులకు సహకరించామనే మనశాంతి లభిస్తుందని కారేపల్లి సీఐ బి తిరుపతిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ ఎర్రమ్మతల్లి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాతా మండపం వద్ద అధికారం నిర్వహించిన అన్నదానంను కారేపల్లి , కామేపల్లి ఎస్సైలు పుష్పాల రామారావు, ప్రవీణ్‌కుమార్‌లు ప్రారంభించారు. అంతకు ముందు



దుర్గామాత మండపంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేవీశరన్నవరాత్రులను 9రోజుల పాటు పూజలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. అన్ని ధానాలలో కల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మస్వరూపమన్నారు. ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వారికి అన్నదానం ఒక పవిత్రమైన అర్పణగా భావించటం భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాలుగా ఉన్న సంస్కృతిని అన్నదానం ప్రాముఖ్యతను గురించి వివరించారు. అన్నింటికి మించి అన్నదానం చేయటంలో ఒక ఆనందం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు దాతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు



కారేపల్లి, అక్టోబర్ 22, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని భాగ్యనగర్‌తండా పంచాయితీ సామ్యతండా గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్మన్, మాజీ జిల్లా డీసీసీ డైరెక్టర్ వాంకుడోత్ సామ్యానాయక్ అదే గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి వాంకుడోత్ బాబాకు గుండె నొప్పి రావడంతో అతనిని బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. ఇరువురి ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైరా మాజీ ఆత్మకమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ మాట్లాడుతూ.... ఇరువురు చిరకాల స్నేహితులని గుర్తు చేసుకున్నారు. పార్టీ కార్యక్రమంలో ఎంతో చురుగ్గా ఉండే వారిని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జగన్‌నాయక్, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ అడ్డగొడ ఐలయ్య, టీఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పుల్లయ్య బంజర్‌లో ఘనంగా అయ్యప్పస్వామి అభిషేకం





కల్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త
మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో గోపాల అప్పారావు స్వామి గృహంలో గురుస్వామి రాధాకృష్ణన్ స్వామి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్పస్వామి అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పరిసర ప్రాంతాల అయ్యప్పస్వామి భక్తులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాల అప్పారావు స్వామి దంపతులు, శివలీల కృష్ణ స్వామి, పెద్దబోయిన శ్రీను స్వామి, బానోతు గురుస్వామి, జక్కు కృష్ణయ్య స్వామి, పోలోజు కనకాచారి, మాడిశెట్టి విజయస్వామి, రామకృష్ణస్వామి, వంగల వేణుస్వామి, సాయం రవి స్వామి, సిద్దు స్వామి, పసుపులేటి సుబ్బారావు స్వామి, గుండ్ల తిరపయ్య స్వామి, బుర్రా వెంకటరామయ్య స్వామి, హాసిని లక్ష్మణరావు స్వామి, అబ్బూరి సురేష్ స్వామి, గురుస్వామి నేల కృష్ణయ్య స్వామి, నేల గంగరాజు స్వామి, కిషన్‌శెట్టి సుబ్బారావు స్వామి, పెద్దబోయిన రాంబాబు స్వామి, యం. రాంబాబు స్వామి, గంగా రాంబాబు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఎమ్మెల్యే సండ్ర పర్యటన

## అభివృద్ధికి పట్టం కట్టండి



సత్తుపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త:
సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్‌ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన ఎన్నికల ప్రచారంగా వినూత్న స్థాయిలో
ఓ సెంటిమెంట్‌గా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బీఆర్‌ఎస్ అధిష్టానం, ముఖ్యమంత్రి కేసీఆర్ సండ్రను అభ్యర్థిగా ప్రకటించడంతో
ఇటీవల ఎన్నికల ప్రచారాన్ని సెంటిమెంట్ తరహాలో ముందుగా మండలంలోని రామానగరం గ్రామం నుండి ప్రారంభించారు. గతంలో ఇక్కడి నుండి ప్రచారం ప్రారంభించి గత ఎన్నికలలో విజయం సాధించారు. ఈ సారి కూడా అదే సెంటిమెంట్‌తో కొనసాగించారు. మున్సిపాలిటీలో గత మూడు రోజుల నుండి వీధులలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఎప్పుడు ప్రచారానికి ముందుగా పట్టణంలో హనుమాన్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రముఖ వ్యాపారి వందనపు సత్యనారాయణ ఇంటి నుండి ఎన్నికల ప్రచారాన్ని ఈ సారి కూడా ఆనవాయితీగా కొనసాగించారు. సత్తుపల్లి మున్సిపాలిటి ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ, సహకారాలతో ఈ నాలుగేళ్లలో అభివృద్ధిలో జిల్లా కేంద్రమైన ఖమ్మం కార్పొరేషన్‌కు ధీటుగా అభివృద్ధి చేశామని, నాటితో పోలిస్తే నేడు సత్తుపల్లి పట్టణ రూపురేఖలే మారిపోయాయని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. నాలుగేళ్లల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ, సహకారాలతో రూ. 100 కోట్లకు పైగా వెచ్చించి పట్టణంలో అన్ని వీధులలో సీసీ రోడ్లు, బీటి రోడ్లు, సైడ్ డ్రైన్స్, పట్టణంలో ఊరు ప్రారంభం నుండి ఊరు చివరివరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి అభివృద్ధిలో పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దానని ఈ సందర్భంగా ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజల మధ్యే ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్న తనను మూడు సార్లు ఆశీర్వదించి ఎ న్నుకున్నారని, ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికలలో నాలుగో సారి నన్ను ఎన్నుకోవాలని సండ్ర ఆకాక్షించారు. పట్టణంలోని హనుమాన్ నగర్, గాంధీనగర్, వెంగళరావునగర్, జవహర్‌నగర్, జలగం నగర్, అంబేద్కర్ నగర్, గాంధీనగర్‌లలో తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. సండ్రతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటి చైర్మన్ వనమా వాసు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.రఫి, మల్లూరు అంకం రాజు, యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య,బీఆర్‌ఎస్ నాయకులు మాధురి మధు, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్. చాంద్‌పాషా, విజయ నిర్మల, తదితరులున్నారు.



# నియోజకవర్గ ఇంచార్జిలకు దిశ, నిర్దేశం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
మరో కొద్ది రోజుల్లో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో రాష్ట్ర ఎన్నికల కమిటీ నిబంధనలకు లోబడి రాష్ట్ర వ్యాప్తంగా 119 శాసనసభ స్థానాలకు ఉన్న ఇంచార్జిలకు ఆదివారం రాష్ట్ర బిఆర్‌ఎస్ అధిష్టానం దిశ నిర్దేశం చేసింది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం నుండి మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు వర్దినేని రవీందర్‌రావులు హైద్రాబాద్ జలవిహార్‌లో జరిగిన దిశ నిర్దేశ కార్యక్రమానికి హజరైయ్యారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుతం చోటు చేసుకున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి గ్రామ అభివృద్దే లక్ష్యంగా సబ్బండ వర్గాలకు స్వయం ఉపాధిలో ప్రతిపత్తి కల్పిస్తూ అందరితో మమేకమై ముందుకు సాగా లని అధిష్టానం సూచించినట్లు శ్రీనివాస్ తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పలు స్వచ్ఛంద స ంస్థల చేసిన సర్వేలో బిఆర్‌ఎస్ పార్టీ మంచి మెజార్టీతో విజయం సాధించబోతున్నదని, హుజురాబాద్‌కు డిసెంబర్ 3 తర్వాత రాజయోగం పట్టబోతున్న దని శ్రీనివాస్ పేర్కొన్నారు. రానున్న 30రోజుల పాటు అందరు ఐకమత్యంగా ఉండి, కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని అధిష్టానం ఆదేశించినట్లు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీలో చేరికలు

గంగాధర ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈమేరకు గంగాధర మండలంలోని కురిక్యాల గ్రామానికి చెందిన 100 మంది బిజేపి, కాంగ్రెస్ నాయకులు గులాబి ఖండువా కప్పుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు.

# సత్తుపల్లి వార్త

## శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయంలో అన్నదానం



తల్లాడ, అక్టోబర్ 22, ప్రభాతవార్త
తల్లాడలోని శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గత వారం రోజుల నుండి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ముగింపు కావడంతో నిర్వాహకులు లగడపాటి నెహ్రూ



ఆధ్వర్యంలో భక్తులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌ను ఆలయ నిర్వాహకులు నెహ్రూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైరా జట్పీటీసి నంబూరి కనకదుర్గ, నంబూరి మోహన్‌రావు, వేమిశెట్టి నాగన్న, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, కేతేపల్లి భాస్కరరావు, వడ్డే రామారావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, అనుమోలు సర్వేశ్వరరావు, ముత్తారెడ్డితదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ చర్చిలో కోలాటం పోటీలు



కల్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త
కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చిలో 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆదివారం కోలాటం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు, రెవరెండ్ ఫాదర్ సురేష్, రెవరెండ్ ఫాదర్ ఆనంద్, రెవరెండ్ ఫాదర్ విజయ్, కల్లూరు విచారణ సిస్టర్లు, ప్యారిస్ కమిటీ యువతీ యువకులు తదితరులు పాల్గొని ఉత్కంఠంగా సాగిన పోటీలను సంతోషాలతో తిలకించారు.

## అనారోగ్యంతో మర్సకట్ల శౌరి మృతి

కల్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త
మండల పరిధిలోని తాళ్ళూరు వెంకటాపురం గ్రామానికి చెందిన మర్సకట్ల శౌరి (80) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శౌరి పార్థీవదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# గురు దక్షిణ ఫౌండేషన్‌లో ఈత మిత్రుల ఆత్మీయ సమ్మేళనం

### హాజరైన మాజీమంత్రి తుమ్మల

ఖమ్మం రూరల్, ప్రభాత వార్త

ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి ప్రాంతంలో గురుదక్షిణ ఫౌండేషన్‌లో ఈత మిత్రుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సమ్మేళనానికి మాజీమంత్రి తుమ్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ సహకారం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు తాను పాలేరు బరిలో ఉంటున్నానని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలు విసుగు చెందారని, జిల్లాలో అరాచ శక్తులను తరిమి కొట్టాలన్నారు. ఎన్‌టిఆర్ వల్లనే తాను రాజకీయాల్లోకి వచ్చానని, జిల్లాలో ఆదర్శ కమ్యూనిస్టు నేతలైన మంచికంటి, బోడేపూడిలతో కలిసి పని చేశానని అన్నారు. ప్రజల అభీష్టం మేరకు తాను బరిలో ఉంటున్నానని తెలిపారు.



ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌ను అత్యధిక స్థానాల్లో గెలిపించి సోనియా గాంధీకి కానుక ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్, పొంగులేటి ప్రసాద్ రెడ్డి, దయాకర్‌రెడ్డి, మలీదు జగన్, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మిగిలి. నరేందర్, మన్నెం నర్సింహారావు, లక్ష్మణ్, చాగంటి వెంకటేశ్వర రావు, ప్రసాద్, చావా నారాయణరావు, శంకరయ్య, పోట్ల వీరేందర్, ఎర్రబోలు సాయి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్దులపల్లిలో బతుకమ్మ సంబరాలు

ఖమ్మం రూరల్, ప్రభాత వార్త

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో చర్చి పక్కన బజార్, రామాలయం సెంటర్‌లో ఆదివారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క





పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడి సందడి చేశారు. ఈ సంబరాల్లో సర్పంచ్ కర్లపూడి సుభద్ర, ఉప సర్పంచ్ నల్లపునేని రమణయ్య, అంబటి సుబ్బారావు, ఐతగాని రాములు, కర్లపూడి బాలకృష్ణ, ఇందిర, తులసి, సప్పిడి మాధవి, సప్పిడి సుగుణ, కొప్పుల సంతోషమ్మ, సప్పిడి రమాదేవి, తుమాటి నాగమణి, కొప్పుల యశోద, రాణి, రెంటాల గురవమ్మ, కర్లపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్ బంజరలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

కామేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయ బద్ధంగా అదివారం నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసశర్మ, గ్రామ సర్పంచ్ గుంపెనపల్లి అనంతరాములు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణంతోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామపెద్దలు, దీక్ష స్వాములు ఈసం రంగారావు, నాగమణి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.



# ముచ్చర్లలో వైభవంగా బతుకమ్మ వేడుకలు

### బీసీ కాలనీలో అన్నదానం

కామేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ వేడుకలను కామేపల్లి మండలం ముచ్చర్ల





గ్రామంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల వద్ద ఆడబిడ్డలు ఆటపాటలతో సందడి చేశారు. ఆనందాన్ని పంచుకున్నారు. బీసీ కాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయి లూసీ హాజరు అయ్యారు. ఈ వేడుకలలో ఉత్సవ కమిటి సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## అభివృద్ధిని కాంక్షించే కందాళను గెలిపించాలి



నేలకొండపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

నిరంతరం అభివృద్ధిని కాంక్షించే పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డిని గెలిపించాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. ఆదివారం ఆచార్లగూడెం గ్రామ బిఆర్ఎస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి ప్రచారం చెయ్యాలని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, ఏఎంసి మాజీ డైరక్టర్ బచ్చలకూరి శ్రీనివాసరావు, ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, మండల బిఆర్ఎస్ నాయకులు మాదాల రాజు, ఆనం అమృతరెడ్డి, రావులపాటి నరేష్, మార్తి గోపి, కొలికపొంగు వెంకన్న, మార్తి యలమందరావు, చిర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కందాళ



నేలకొండపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

బోదులబండ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మీసా కోటేశ్వరరావు భౌతికకాయంను ఆదివారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అలాగే, చెరువుమాధారం గ్రామంలో మృతి చెందిన మహ్మద్‌అక్బర్, కనమర్లపూడి వెంకటనాగచంద్రమౌళి, సిరిపురవు వెంకటరెడ్డిల మృతిని పురస్కరించుకుని మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి, రాజారామ్‌పేట పిఏసిఎస్ అధ్యక్షులు కోటి సైదారెడ్డి, పగిడిపత్తి శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు కనమర్లపూడి రాము, మస్తాన్, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో మద్యం బాటిళ్ళు స్వాధీనం కేసు నమోదు చేసిన పోలీసులు

కామేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో మురారి రాధమ్మ బెల్ట్‌షాపులో మద్యం బాటిళ్ళను ఆదివారం స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసిన్నట్లు హెడ్ కానిస్టేబుల్ జడల రవి తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వలన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెల్ట్ షాపులో 12మద్యం బాటీళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ. 2,250లు అని తెలిపారు. నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా మద్యం బాటిళ్ళను విక్రయిస్తున్నందున్న ఆమెపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రవి తెలిపారు.

# హస్తం ఆశావాహుల్లో 'టెన్షన్ ... టెన్షన్'

## నలుగురిలో హస్తం ఎవరికి దక్కునో ....?

**సత్తుపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కోసం ఎదురు చూస్తున్న ఆశావూహనాయకుల్లో టెన్షన్ నెలకొంది. ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్టు ఆశిస్తున్న నలుగురి నాయకుల్లో ఎవరికి వారు నియోజకవర్గంలో పలు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మానిఫెస్టోను ప్రజలకు వివ రిస్తూ రోజులు గడుపుతున్నారు. ఈ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేరు ఖరారు చేసి నెల దాటింది. ఈయన ఇప్పటికే నియోజకవర్గాన్ని ఒక సారి చుట్టు ముట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పధకాలు ప్రజలకు వివరిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంకా అభ్యర్థిని ప్రకటించడంలో జాప్యం చేయడంతో ఆ పార్టీలోని కింది స్థాయి కేడర్‌లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించడంతో కోడ్ అమలులోకి రావడంతో పాటు నామినేషన్ తేదీ కూడా సమీపిస్తున్నా నేటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిష్టానం ప్రకటించకపోవడంతో కార్యకర్తల్లో అసహనం నెలకొంది. కాంగ్రెస్ అధిష్టానం ఇటీవల ప్రకటించిన తొలి జాబితాలో సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించకపోయేసరికి కార్యకర్తల్లో కొంత నిరాశ నెలకొంది. రెండవ జాబితా కూడా దసరా పండుగ తరువాత ఢిల్లీ కాంగ్రెస్ అధిష్టాన పెద్దలు ప్రకటిస్తామని చెప్పడంతో ఈ జాబితాలో అయినా మన నాయకుల్ని ప్రకటిస్తారో లేదో అని అభిమానులు ఎదురు చూస్తున్నారు.

**ఈ నలుగురిలో హస్తం ఎవరికి దక్కుతుందో ....**

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కోసం నలుగురు ప్రధాన నాయకులు పోటీ పడుతన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు,







మాజి మంత్రి సంబాని చంద్రశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతారాయ్, ఇటీవల జిల్లా స్థాయి ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ టికెట్టుకోసం ఆశిస్తున్న కొండూరు సుధాకర్, కాంగ్రెస్ నాయకులు డా. మట్టా రాఘమయి, దయానంద్ దంపతులు టికెట్టు కోసం ఎవరికి వారు కాంగ్రెస్ అధిష్టానం దగ్గర తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నారు. పై నాయకులు నలుగురు ఎవరికి వారే నియోజకవర్గంలో పలు మండలాల్లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారాలు చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలను పట్టించుకోలేదని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని పై నాయకులు ప్రజలకు హామీ ఇస్తున్నారు. గ్రామాలలో ప్రజలు ఎవరికి వారే తమకు టికెట్టు వస్తుందని కాంగ్రెస్‌ను ఆదరించండని కార్యకర్తలను మరియు ప్రజలను చైతన్యవంతం చేస్తూ వస్తున్నారు అధిష్టానం వద్ద సీనియర్ నాయకులు, మాజి మంత్రి సంభాని చంద్రశేఖర్ తనదైన శైలిలో ప్రజలలో మంచి ముద్ర వేసుకున్నారు. టికెట్టు సంభానికే వస్తుందని అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఓయులో విద్యార్థి నాయకుడిగా పేరు పొందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతా రాయ్ ఈ సారి విద్యార్థి సంఘం కోటాలో తనకు సీటు ఇవ్వాలని అధిష్టానంపై గట్టిగా పోరాడు తున్నారు. ప్ర జలకు సేవ చేద్దామని జిల్లా స్థాయి ఉద్యోగానికి రాజీనామా చేసి టికెట్టు



ఆశిస్తున్న కొండూరు సుధాకర్‌కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కో కన్వీనర్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. తనకే టికెట్టు అని ఇటీవలే నియోజకవర్గంలో 140 కి. మేర 8 రోజుల పాటు పాదయాత్ర చేయగా, ప్రజల నుండి గ్రామాలలో అపూర్వ స్వాగతం లభించిందని, తనకే టికెట్టు వస్తుందని ధీమాగా ఉన్నారు . కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ ఎ స్సీ కులం కాదని ఫిర్యాదు రావడంతో జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ విచారణ జరిపి మట్టా దయానంద్ కుల సర్టిఫికెట్‌ను రద్దు చేసినట్టు ప్రకటించారు. ఈ నేపథ్యంలో డా. సతీమణి డా. రాఘమయి తాను సైతం అంటూ నియోజకవర్గంలో కాంగ్రెస్ మానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఈ కుటుంబానికి సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, కాంగ్రెస్ నాయకులు, మాజి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. సర్వేలో సైతం ప్రజలు తమకే మొగ్గు చూపుతున్నారని, తనకే టికెట్టు వస్తుందని గంటాపథంగా ధీమా వ్యక్తం చేస్తున్నారు. పై నలుగురు ఆశావాహుల్లో హస్తం ఎవరిని వరించనుందో విజయదశమి అనంతరం తేలనుంది.



## భద్రాద్రి అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**-భద్రాచలం అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి కుంజా ధర్మారావు**

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**

భద్రాచలం పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా భద్రాచలం అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి కుంజా ధర్మారావు మాట్లాడుతూ.. తనపై నమ్మం ఉంచి, తనకు భద్రాచలం అసెంబ్లీ బీజేపీ భ్యర్థిత్వాన్ని కేటాయించిన భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర అధిష్టానలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భద్రాచలం అభివృద్ధిలో ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే పొదెం వీరయ్య అభివృద్ధి చేయడంలో పూర్తి విఫలమయ్యారని, దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవుపలికారు. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కో కన్వీనర్ క్రాంతి కుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కణితి లక్ష్మి, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సుదర్శన్, గడ్డం శ్రీహరి, అల్లాడి వెంకట సుబ్బారావు, కార్యదర్శిలు కె.శ్రీను పాల్గొన్నారు.

# బీజేపీ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థిగా కుంజా ధర్మ

**భద్రాచలం, ప్రభాతవార్త :**

నవంబర్ 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం బిజేపి అభ్యర్థిగా మాజీ జడ్పీటీసీ దివంగత మాజీ ఎమ్మెల్యే మరియు బిజేపీ రాష్ట్ర నాయకురాలు కుంజా సత్యవతి భర్త కుంజా ధర్మారావు పేరు ఆదివారం ఆ పార్టీ అధిష్టానం విడుదల చేసిన అభ్యర్థులు జాబితాలో ఉంది. కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా 2009లో విజయం సాధించిన ఆయన భార్య కుంజా సత్యవతి, బిజేపీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. పలువురు రాజకీయ విశ్లేషకులు ఆమెకు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం ఖరారవుతుందనే భావించగా ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతిచెందారు. ఆమె మరణంతో ధర్మను అభ్యర్థిగా ప్రకటించారు. సీపీయం పార్టీలో రాజకీయ ప్రవేశం చేసిన ధర్మా ఆ పార్టీలో పలు కీలక పదవులను అలంకరించారు. కాంగ్రెస్ పార్టీలో, వైఎస్సార్‌సీపీలో చేరిన ఆయన ప్రస్తుతం బీజేపీ పార్టీలో



కొనసాగుతున్నారు. ధర్మారావు 1980 నుండి 1994 వరకు సీపీయం అనుబంధ సంఘాలైన ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐలో పనిచేయగా, 1994 నుండి 2000వ సంవత్సరం వరకు ఆల్ ఇండియా అగ్రికల్చర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, 2001 దుమ్ముగూడెం జడ్పీటీసీగా, 2006 నుండి 2008 వరకు సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు.

## జిల్లా ప్రజలకు కలెక్టర్ విజయదశమి శుభాకాంక్షలు

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 22 – ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మన ఆచార, సంప్రదాయాలకు ప్రతీక ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల పండుగ బతుకమ్మ వేడుకలను 9 రోజుల పాటు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటాపాటలతో వైభవంగా జరుపుకుంటున్నామని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## నేడు గ్రీవెన్స్‌డే రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 22 – ప్రభాతవార్త:**

సోమవారం విజయదశమి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు డీఆర్‌వో రవీంద్రనాథ్ తెలిపారు. సెలవు కాబట్టి అధికారులు అందుబాటులో ఉండని కారణంగా ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని ఆయన పేర్కొన్నారు.

## జిల్లా ప్రజలకు ఎస్పీ విజయదశమి శుభాకాంక్షలు

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 22 – ప్రభాతవార్త:**



జిల్లా ప్రజలందరికీ ఎస్పీ వినీత్ విజయదశమీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని అన్నారు. చెడుపై మంచి సాదించిన విజయానికి ప్రతీక విజయదశమి అని, దసరా పండుగను ప్రజలు కుటుంబ సభ్యులతో ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.

# మణుగూరు స్ట్రాంగ్ రూంకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు

**-పినపాక ఆర్వో, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ పర్యవేక్షణలో భద్రపరిచిన అధికారులు**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 22 :**



పినపాక నియోజకవర్గానికి కేటాయించిన ఎలక్ట్రానికి ఓటింగ్ యంత్రాలను ఆదివారం మణుగూరు కో–ఎడ్యూకేషన్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు తరలించించారు. పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీవో పీవో ప్రతీక్ జైన్ పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లను భద్రపరిచారు. పినపాక నియోజకవర్గానికి సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 301 కంట్రోల్ యూనిట్లు, 301 బ్యాలెట్ యూనిట్లు, 337 వీవీ పాట్‌లు కేటాయించినట్లు, ఈ ఈవీఎంల గురించి వివిధ పార్టీల నాయకులకు వివరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పొలిటిక్ పార్టీల ప్రతినిథులు, అధికారులు పాల్గొన్నారు.